




ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
16-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 247

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# ముందస్తు బెయిల్‌పై 21న ఉత్తర్వులు

- బండి భగీరథ్ పిటిషన్‌లో హైకోర్టు
- వాదనలకే 3 గంటలకుపైగా సమయం పట్టింది
- అన్ని పక్షాల వాదనలు సమగ్రంగా పరిశీలించాలి
- హడావుడి మధ్యంతర ఉత్తర్వులు వెల్లడించలేమన్న న్యాయమూర్తి



2లో

హైదరాబాద్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన మధ్యంతర అప్లికేషన్ (ఐఏ)పై ఉత్తర్వులను హైకోర్టు రిజర్వు చేసింది. ఈనెల 21న ఉత్తర్వులిస్తామని స్పష్టం చేసింది. వాదనలకే 3 గంటలకుపైగా సమయం పట్టిందని, ఈ దశలో ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది. హడావుడిగా ఉత్తర్వులు ఇవ్వడం సాధ్యంకాదని, అన్నింటినీ పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అన్ని పక్షాలు చేసిన వాదనలు, గత తీర్పులను సమగ్రంగా పరిశీలించాల్సి ఉందంటూ ఉత్తర్వులను వచ్చే గురువారానికి వాయిదా వేసింది. అప్పటివరకు పిటిషనర్‌ను అరెస్టు చేయకుండా, కఠిన చర్యలు తీసుకోకుండా స్టేటస్‌కో ఆదేశాలు ఇవ్వాలని కోరగా, నిరాకరించింది. తనపై పేట్‌బరాబాద్ పోలీసులు నమోదు చేసిన కేసులో


# దేశం గర్వించేలా పుట్టపర్తి అభివృద్ధి

**ఇకపై పుట్టపర్తి భక్తికే కాదు.. దేశ భద్రతకు కూడా కేరాఫ్ అడ్రస్: సీఎం చంద్రబాబు**

- పుట్టపర్తిలో అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఆమ్కా) ప్రాజెక్టుకు శంకుస్థాపన
- భక్తి కేంద్రం ఇకపై దేశ భద్రతా కేంద్రంగా మారుతుందన్న సీఎం చంద్రబాబు
- రికార్డు సమయంలో ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చామని వెల్లడి
- రాయలసీమను రత్నాలసీమగా మార్చడమే లక్ష్యమని స్పష్టీకరణ
- రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు, ఉద్యోగ కల్పనే ధ్యేయమన్న ముఖ్యమంత్రి

**పుట్టపర్తి, ప్రభాత సూర్య** :దేశం గర్వించే రక్షణ కేంద్రంగా పుట్టపర్తి తయారుకాబోతందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో 650 ఎకరాల్లో అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టు నిర్మాణానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. పుట్టపర్తి అనగానే సత్యసాయిబాబా గుర్తొస్తారు. తన బోధనలతో విశ్వశాంతికి





2లో

## పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల

లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు

ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం



2లో

## తెలంగాణ క్యాన్సర్‌పై అట్లాస్

సిఎం రేవంత్‌కు అందించిన నోరి

ఎంతో ఉపయుక్తమైన సమాచారమని సిఎం కితాబు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి క్యాన్సర్ అట్లాస్



## బండి సంజయ్‌కు భారీ ఊరట..

ఆయనపై ఉన్న పోస్టులన్నీ తొలగించాలని కోర్టు ఆదేశం

కేంద్రమంత్రి బండి సంజయ్‌కు అనుకూలంగా సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు

కుమారుడి పోక్సో కేసుతో ఆయన పేరును ముడిపెట్టొద్దని ఆదేశం



## నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల

జూన్ 21న ఎగ్జామ్ నిర్వహణకు తేదీ ఖరారు

- వివరాలు వెల్లడించిన ఎన్‌టిఎ
- వచ్చే ఏడాది నీట్ ఆన్‌లైన్ పరీక్ష
- లీకేజీని అరికట్టేందుకు చర్యలు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో రద్దయిన నీట్ యూజీ 2026 పరీక్షను మళ్లీ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారైంది. జూన్ 21న, ఆదివారం ఈ పరీక్ష జరగనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది.

2లో





2లో

### ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

## నిరంతర పక్రియ

- జూన్ 2న ఆదిలాబాద్ నుంచి రెండో విడత ప్రారంభం
- గూడులేని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు
- జాయింట్ సర్వే తో భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం
- పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** పేద కుటుంబానికి సొంత ఇల్లు అనేది కేవలం నివాసం

## భూగర్భజలాల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

- త్రాగు నీటి భద్రత పై ప్రత్యేక దృష్టి
- నీటి లభ్యత పెరగడంతో పాటు వినియోగం పెరుగుతుంది
- ఫ్లోరైడ్,నైట్రేట్ వంటి సమస్యాత్మక అంశాలపై ప్రత్యేక దృష్టి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** భూగర్భ జలాల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి భద్రత కల్పించేందుకు ప్రత్యేక చర్యలు




2లో

## మా చర్చలు చరిత్రాత్మకం

డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్ స్పష్టీకరణ

చైనాలో ముగిసిన అమెరికా అధ్యక్షుడి పర్యటన

బీజింగ్: చైనాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మూడు రోజుల పర్యటన శుక్రవారం ముగిసింది. స్వదేశానికి పయనమయ్యారు. ఆయన గురువారం, శుక్రవారం



# ముందస్తు బెయిల్‌పై 21న ఉత్తర్వులు

ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని, ఒకవేళ అరెస్టు చేసినా వెంటనే బెయిల్‌పై విడుదల చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భగీరథ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ టి.మాధవీదేవి ధర్మాసనం శుక్రవారం రాత్రి మరోసారి విచారణ చేపట్టింది.

**పోలీసులు కుమ్మక్కు**

పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. 'గత సంవత్సరంలోనే బాధితురాలు, నిందితుడు స్నేహితులుగా మారారు. గత అక్టోబర్ నుంచి డిసెంబర్ 31 వరకు నాలుగుసార్లు బాధితురాలిపై నిందితుడు లైంగిక దాడికి పాల్పడ్డాడనడంలో వాస్తవం లేదు. పోలీసులు బాధితులతో కుమ్మక్కై తొలుత ఉన్న సెక్షన్లకు తోడు పోక్సో సెక్షన్లు 5, 6ను చేర్చారు. బెయిల్ రాకుండా పూర్తి న్యాయ సలహాతో ఇచి?చన వాంగ్మూలం ఆధారంగా ఎఫ్ఐఆర్ మార్చారు. నానక్‌రామ్‌గూడ, తర్వాత ఫామ్‌హౌస్‌లకు వెళ్లినప్పుడు వారి వెంట మిత్రులు కూడా ఉన్నారు. బాధితురాలికి గతంలోనే ఆల్కహాల్ అలవాటు ఉంది. బాధితురాలు మైనర్ కాదు (కొన్ని సర్టిఫికెట్లను సమరి?పంచారు). నాలుగున్నర నెలల వరకు ఫిర్యాదు చేయకపోవడంలో కుట్రదాగి ఉంది. బాధితురాలు పలుమార్లు బెదిరిస్తూ సందేశాలు, ఫొటోలు, వీడియోలు పంపారు. దీంతో ఆమె ఎలాంటి అఘాయిత్యానికి పాల్పడకుండా చూడాలని బాధితురాలి తల్లిదండ్రులకు పిటిషనర్ చెప్పారు' అని పేర్కొన్నారు.

**పిటిషనర్‌కు నేర చరిత్ర...**

బాధితురాలి తరపు న్యాయవాది పప్పు నాగేశ్వర్‌రావు వాదనలు వినిపిస్తూ.. 'బాధితురాలి డాక్యుమెంట్లు పిటిషనర్ తరపు న్యాయవాది సమరి?పంచడం అభ్యంతరకరం. బాధితురాలు మేజర్ అనేది నిరాధార ఆరోపణ. బర్త్ సర్టిఫికెట్ స్కూల్‌లో ఇచ్చింది ప్రధాన ఆధారం. దీనిపై ఏది ప్రామాణికమో సుప్రీంకోర్టు గతంలో స్పష్టం చేసింది. మున్సిపల్ అధికారులు ఇచి?చన పత్రం, టెన్త్ సర్టిఫికెట్లను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చు.

భగీరథ్ ఒత్తిడితో బాధితురాలు అతని ప్రేమను అంగీకరించింది. వాళ్లిద్దరూ పెళ్లి చేసుకోవాలని భావించారు. పెళ్లి చేసుకుంటానంటున్నాడన్న నమ్మకంతో మరికొందరు కూడా ఉండటంతో భగీరథ్ వెంట తమ అమ్మాయిని తల్లిదండ్రులు పంపారు. అక్కడ బలవంతంగా ఆల్కహాల్ తాగించి, అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలిని అవమానించేలా రూ.50 వేలు పంపగా, ఆమె వెంటనే ఆ మొత్తాన్ని వెనక్కు పంపింది. నిందితుడి తండ్రి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కావడంతో అందరి నుంచి సహాయ సహకారాలు అందుతున్నాయి. దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో అతనిపై రెండు కేసులు నమోదయ్యాయి. నిందితుడికి గతంలోనే నేర చరిత్ర ఉంది' అని పేర్కొన్నారు.

పోలీసుల తరపున పీపీ పల్లె నాగేశ్వర్‌రావు వాదనలు వినిపిస్తూ.. 'పుట్టిన రోజు (2008, ఆగస్టు), ఇతర సర్టిఫికెట్లు దర్యాప్తు అధికారి నుంచి తీసుకున్నాం (వాటిని కోర్టుకు సమరి?పంచారు). పోక్సో కేసుల్లో ముందస్తు బెయిల్ సాధ్యంకాదు. ఇలాంటి కేసుల్లో కూడా నిందితులకు బెయిలిస్తే చట్టంపై నమ్మకం లేకుండా పోతుంది. ఎఫ్ఐఆర్‌లో మార్పులు చేసే అధికారం దర్యాప్తు అధికారి (ఐవో)కి ఉంటుంది. సేకరించిన వివరాల ఆధారంగా సెక్షన్ల మార్పు, నిందితులను చేర్చడం చేయొచ్చు' అని చెప్పారు.

# పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల

న్యూఢిల్లీ: ఊహించినట్లుగానే.. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న సంక్షోభం నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. అయినప్పటికీ.. ప్రభుత్వరంగ చమరు కంపెనీలు దాదాపు 11 వారాల పాటు ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి. అయితే, అవి తీవ్ర ఆర్థికఒత్తిళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. లీటరుకు రూ.3 పెంచి వాహనదారులపై కొంత భారాన్ని మోపాయి. 2022 ఏప్రిల్ నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు మారలేదు. అయితే, లోక్‌సభ ఎన్నికలకు ముందు 2024 మార్చిలో లీటరుకు రూ.2 చొప్పున తగ్గించాయి. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన ధరలు పెరుగుతాయంటూ ఇటీవల పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే, సరిపడా నిల్వలు ఉన్నాయంటూ కేంద్రం వాటిని ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతూ వచ్చింది. ఈ క్రమంలో ధరలు పెంచడం గమనార్హం. కాగా.. ఈ ప్రకటనలకు ముందే ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందనే వార్తలు దేశంలోని వాహనదారులను ఆందోళనకు గురిచేశాయి. దీంతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. ఈ క్రమంలో కొన్ని బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. సీఎన్‌జీ వాహనదారులకు కూడా గ్యాస్ కంపెనీలు షాకిచ్చాయి. కిలో సీఎన్‌జీని రూ.2 చొప్పున పెంచాయి. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ3.29, డీజిల్‌పై రూ.3.14, తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ఆయిల్ కంపెనీలు పెంచాయి. పెట్రోల్ ధరలు: ఢిల్లీలో రూ.97.77, కోల్‌కతాలో 108.74, ముంబయిలో 106.68 , చెన్నైలో 103.67 (?2.83)గా ఉండనున్నాయి. ఇక డీజిల్ ధరలు: ఢిల్లీలో 90.67, కోల్‌కతాలో 95.13, ముంబయి 93.14, చెన్నైలో 95.25గా ఉండనున్నాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమాసియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ.3.29, డీజిల్‌పై రూ.3.14పై పెంచాయి. తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ధరలు పెంచాయి.

# నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల

ఈ మేరకు ఎన్‌టీఏ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రీఎగ్జామ్‌కు సంబంధించి అధికారిక మార్గాల్లో వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని విద్యార్థులను ఎన్‌టీఏ కోరింది. హాల్‌టికెట్, ఇతరత్రా వివరాలను త్వరలోనే వెల్లడించనుంది. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3వ తేదీన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష-యూజీని (నీట్-యూజీ) నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశంలోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో ఈ పరీక్ష జరిగింది. అయితే, ఈ పరీక్ష ప్రశ్నపత్రాలు కొన్నిచోట్ల లీకయ్యాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో నాటి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్‌టీఏ ప్రకటించింది. దీంతో దేశవ్యాప్తంగా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 23 లక్షల మంది మళ్లీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా.. రీఎగ్జామినేషన్‌కు మరోసారి దరఖాస్తు చేసుకోనక్కర్లేదని, ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఇదిలాఉండగా.. నీట్ పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు కీలక నిందితులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. రాజస్థాన్‌లోని సికార్‌లో ఈ లీకేజీ వ్యవహారం బయటపడింది. సుమారు 410 ప్రశ్నలతో ఒక గెస్ పేపర్ పరీక్షకు ముందే విద్యార్థులకు అందగా.. అందులోని 120 కెమిస్ట్రీ ప్రశ్నలు పరీక్షలో వచ్చాయనే ఆరోపణలొచ్చాయి. ప్రశ్నల క్రమంతో పాటు ఆప్షన్లు కూడా ఒకే వరుసలో ఉండటంతో లీక్ జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. మహారాష్ట్రలోని నాసిక్ నుంచి ప్రశ్నపత్నం లీక్ అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచి రాజస్థాన్, హరియాణా, జమ్మూకశ్మీర్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చేరినట్లు దర్యాప్తులో తేలింది. ఈ పేపర్ కోసం విద్యార్థుల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం.నీట్ పేపర్ లీక్ వ్యవహారం సంచలనం సృష్టించింది. దాంతో మే 3న నిర్వహించిన పరీక్షను రద్దు చేసి, మళ్లీ జూన్ 21న ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడారు. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని వెల్లడించారు. జూన్ 21న నీట్ రీఎగ్జామ్ తేదీ ఖరారైంది. నీట్ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలపై విచారణకు ఆదేశించాం. ఇప్పటికే ఈ కేసును సీబీఐ విచారిస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థులకు ఎలాంటి నష్టం

# తెలంగాణ క్యాన్సర్‌పై అట్లాస్

ఆఫ్ తెలంగాణ ను అందజేసిన ప్రభుత్వ సలహాదారు , ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణులు నోరి దత్రాత్రేడు.. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చోంగ్తూ . పాల్గొన్నారు. తెలంగాణలో క్యాన్సర్ వ్యాధిపై సమగ్ర నివేదికను అందజేసిన నోరి దత్తాత్రేయుడిని అభినందించిన ముఖ్యమంత్రి. క్యాన్సర్‌పై పోరాటంలో నోరి దత్తాత్రేయుడు రూపొందించిన అట్లాస్ ఎంతో ఉపయోగకరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటి కారణాలను అన్వేషించే అవకాశం ఈ నివేదిక ద్వారా లభిస్తుందన్నారు. నివేదికలో అందించిన డేటా ఆధారంగా క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక స్క్రీనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌కే పరిమితం కాకుండా, క్యాన్సర్ బాధితులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కూడా ప్రత్యేక ఆస్పత్రులు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్ ఆస్పత్రుల్లో క్యాన్సర్ చికిత్సను మరింత సమర్థవంతంగా అందించాలని సూచించారు.

# భూగర్భజలాల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.ఫ్లోరైడ్, నైట్రేట్ వంటి సమస్యాత్మక అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు.శుక్రవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,గ్రౌండ్ వాటర్ డిపా÷-టం÷-మెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ ,డిప్యూటి డైరెక్టర్ పి.జ్యోతికుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో భూగర్భ జలాల సంరక్షణ అన్నది అత్యంత ప్రాధాన్యతంశమని ఈ విషయంలో రైతులకు ప్రత్యేక అవగాహన కలిగించెందుకు అధికారులు చొరవ చూపాలని ఆయన సూచించారు. అదే సమయంలో నీటిని సమర్ధవంతంగా వినియోగించుకునేలా చూడడంతో పాటు వృధా గా పోయే నీటిని నియంత్రించేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. తెలంగాణా రాష్ట్రంలో భూగర్భ జలాల లభ్యత పెరుగుతున్నప్పటికీ అదే స్థాయిలో నీటి వినియోగం పెరుగుతున్నందున నీటి వృధాను అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. 2024 తో పోల్చిచూసినపుడు 2025 లో జలాల వినియోగం 45.93 శాతం నుండి 46.86 శాతానికి పెరిగిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.భూగర్భ జలాల సంరక్షణ అనేది ఒక ఉద్యమంలా ప్రజల్లోకి టిదుకెళ్లాలని నీటి సంరక్షణలో ప్రతీ ఒక్కరిని భాగస్వామ్యం చేయాల్సిన ఆవశ్యకతను ఆయన అధికారులకు వివరించారు. అధికంగా భూగర్భ జలాల వినియోగం అవుతున్న ప్రాంతాలలో భవిష్యత్ అవసరాల దృష్ట్యా నియంత్రణ మీద దృష్టి సారించేయాలన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టుకునెందుకు గాను ఇంకుడుగుంటల నిర్మాణాన్ని ఇబ్బడిముబ్బడిగా ప్రోత్సాహించాలని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలాల పరిమాణాలని నిరంతరం గుర్తించేందుకు వీలుగా 1,771 ఫిజోమీటర్లను వినియోగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.పైగా భూగర్భ జలాల నియంత్రణతో గ్రౌండ్ వాటర్ డిపా÷-టం÷-మెంట్ కు ఆదాయం లభిస్తుందన్నారు.

# బండి సంజయ్‌కు భారీ ఊరట..

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన కుమారుడిపై నమోదైన పోక్సో కేసుకు సంబంధించి, బండి సంజయ్ పేరును ముడిపెడుతూ మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు, పోస్టులను తక్షణమే తొలగించాలని న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసు విషయంలో ఆయన పేరును ఎక్కడా ప్రస్తావించరాదని స్పష్టం చేసింది.తన రాజకీయ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ బండి సంజయ్ నాంపల్లిలోని సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. గూగుల్, మెటా, ఎక్స్ కార్ప్‌తో పాటు పలు టీవీ ఛానెళ్లను ప్రతివాదులుగా చేర్చి ఆయన దావా వేశారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపిన న్యాయస్థానం, బండి సంజయ్‌కు వ్యతిరేకంగా ఉన్న అన్ని రకాల కంటెంట్‌ను తక్షణమే తొలగించాలని ఆదేశించింది.భవిష్యత్తులో కూడా ఈ కేసుకు సంబంధించి బండి సంజయ్ పేరుతో ఎలాంటి వార్తలు ప్రసారం చేయరాదని, ప్రచురించరాదని కోర్టు గట్టిగా ఆదేశించింది. ఈ ఉత్తర్వులను పాటించని పక్షంలో కోర్టు ధిక్కరణ చర్యలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించింది.

# మా చర్చలు చరిత్రాత్మకం

చైనా అధినేత షీ జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించుకున్నారు. తమ చర్చలను చరిత్రాత్మకమైనవి, మైలురాయిగా ఇద్దరు నేతలు అభివర్ణించారు. ఇరాన్ యుద్ధం, ద్వైపాక్షిక వాణిజ్య ఘర్షణలతో సహా పలు అంతర్జాతీయ సమస్యలపై వారు అభిప్రాయాలు పంచుకున్నారు. రాజధాని బీజింగ్‌లో చైనా అధినేతలు నివసించే, అత్యంత పటిష్టమైన భద్రత కలిగిన జోంగ్నాన్‌హయ్‌లో చివరిరోజు ట్రంప్, జిన్‌పింగ్ సమావేశమయ్యారు. తమ చర్చలను ముగించారు. వారిద్దరూ ఆ ప్రాంగణంలో నడుస్తూ, మాట్లాడుకుంటూ, మధ్యమధ్యలో ఆగి తోటలోని చెట్లను, పువ్వులను చూస్తూ ముందుకు కదిలారు. చైనా పర్యటన విజయవంతమైందని ట్రంప్ ఉద్ఘాటించారు. ఇది మరపురాని పర్యటన అని అభివరి?ణంచారు. అనేక విషయాలపై చైనాతో అంగీకారానికి వచ్చామని తెలిపారు. ఇరుదేశాలు అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నాయని, అనేక సమస్యలను పరిష్కరించుకున్నాయని వెల్లడించారు. ఇది రెండు దేశాలకు, ప్రపంచానికి మేలు చేస్తుందన్నారు. అయితే, ఆ ఒప్పందాలు ఏమిటన్నది బయటపెట్టలేదు. జిన్‌పింగ్ తన పాత స్నేహితుడేనని, ఆయన పట్ల తనకు చాలా గౌరవం ఉందని, తమ మధ్య ఒక మంచి సంబంధాలున్నాయని ట్రంప్ స్పష్టంచేశారు. అమెరికా--చైనా సంబంధం చాలా ముఖ్యమైందని, అది మరింత మెరుగుపడుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ట్రంప్ పర్యటన చరిత్రాత్మకమని జిన్‌పింగ్ ఉద్ఘాటించారు. వ్యూహాత్మక స్థిరత్వంతో కూడిన నిర్మాణాత్మక చైనా--అమెరికా సంబంధాన్ని నిర్మించుకోవడానికి ఇరుపక్షాలు ఒక నూతన దృక్పథాన్ని ఏర్పరచుకున్నాయని వెల్లడించారు. ఆర్థిక, వాణిజ్య సంబంధాలను స్థిరంగా ఉంచడం, వివిధ రంగాల్లో ఆచరణాత్మక సహకారాన్ని విస్తరించడం, వివాదాలను సముచిత రీతిలో పరిష్కరించుకోవడం, అంతర్జాతీయ, ప్రాంతీయ సమస్యలపై సంప్రదింపులు, సమన్వయాన్ని పెంపొందించుకోవడం వంటి అంశాలపై ఉమ్మడి అవగాహనకు చేరుకున్నామని స్పష్టంచేశారు. అమెరికాకు చెందిన విమానాల తయారీ సంస్థ బోయింగ్ నుంచి చైనా రాబోయే పదేళ్లలో 200 విమానాలు కొనుగోలు చేయనుందని డొనాల్డ్ ట్రంప్ చెప్పారు.

# దేశం గర్వించేలా పుట్టపర్తి అభివృద్ధి

కృషి చేశారు.రాయలసీమ ఒకప్పుడు డ్రాట్ జోన్ అని.. ఇప్పుడు గ్రోత్ జోన్‌గా మారిందన్నారు. ఒకప్పుడు గోల్డ్ అంటే కేజీఎఫ్ గుర్తొచ్చేదని.. ఇకపై జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ అని చెప్పుకుంటారని తెలిపారు. ఈ ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 600 కిలోల బంగారం ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 1,500 కిలోల బంగారం ఉత్పత్తి చేస్తామన్నారు. బంగారం ఉత్పత్తికి చిరునామాగా ఏపీ నిలవనుందని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ సిందూర్ భారతీయులకు గర్వకారణం. ఇప్పుడు అడ్వాన్స్డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టు రావడం ఎంతో కీలకమన్నారు. ఏఎంసీఏ ప్రాజెక్టు ద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య పాత్ర పోషిస్తుందని చంద్రబాబు తెలిపారు. ఆధునిక స్టెల్త్ యుద్ధ విమానాల తయారీకి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందన్నారు. భారత రక్షణ శక్తిని ప్రపంచానికి చాటడంలో ఆపరేషన్ సిందూర్ ఓ ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచిందని సీఎం తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో వినియోగించిన డ్రోన్లు ఏపీలోనే తయారు చేసి పరీక్షించారని చెప్పారు. ఈ ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడితో 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఫైటర్ జెట్ ఇంటిగ్రేషన్‌తో పాటు పైలట్ టెస్టింగ్ కేంద్రంగా పుట్టపర్తి అభివృద్ధి చెందుతుందన్నారు. కేవలం 36 రోజుల్లోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగలిగామని.. జెట్ స్పీడ్‌తో అనుమతులు ఇచ్చామని తెలిపారు. ఏరోస్పేస్ రంగంలో ఈ కీలక ప్రాజెక్టుతో మరిన్ని డిఫెన్స్ ప్రాజెక్టులు రాబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ ఫోర్జ్, హెచ్ఎఫ్‌సీఎల్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్‌తో కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీలకు శంకుస్థాపన చేశామని తెలిపారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేసి ఉత్పత్తి ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శ్రీహరికోట అంతరిక్ష శక్తి, నాగాయలంక క్షిపణి శక్తి, పుట్టపర్తి రక్షణ శక్తి, విశాఖ నౌకాదళ శక్తిగా ఏపీ దేశానికి అండగా నిలుస్తుందని సీఎం అన్నారు. కడప స్టీల్ ప్లాంట్ పనులను జూన్‌లో ప్రారంభిస్తామని ప్రకటించారు. 2028 నాటికి కడప స్టీల్‌ఎ÷-లాంట్‌ను పూర్తిచేస్తామన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీకని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరును నిరంతరం కొనసాగించే ప్రక్రియగా చేపట్టిందన్నారు. గూడులేని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు సమకూర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వని విధంగా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో పేదల ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి తెలంగాణా ప్రభుత్వం దేశానికి తలమానికంగా నిలిచిందన్నారు. రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా శుక్రవారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు, హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులతో మంత్రిగారు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఖమ్మం ఇన్ ఛార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు అనసూయ సీతక్క, కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్, పార్లమెంటు సభ్యులు వేం నరేందర్ రెడ్డి, పి.బలరాం నాయక్, కడియం శ్రీహరి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరును విజయవంతంగా పూర్తి చేసి లక్షలాది పేద కుటుంబాల సొంత ఇంటి కలలను నెరవేర్చామని తెలిపారు. 3 లక్షలకు పైగా ఇండ్లను మంజూరు చేయగా, దాదాపు 2.90 లక్షల వరకు గ్రౌండింగ్ కాగా, ఇందులో ఇప్పటికే సుమారు 50 వేల గృహ ప్రవేశాలు కూడా జరిగాయని, అలాగే మరో రెండు లక్షలకు పైగా ఇండ్ల నిర్మాణం పనులు వివిధ దశల్లో ఉన్నాయని మరో రెండు నెలల్లో పూర్తి అవుతాయని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయగా , ఐటిడిఏ ప్రాంతాల్లోని నియోజకవర్గాలకు అదనంగా ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. వచ్చే నెల రెండో తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడత ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఇది ఇంతటితో ఆగిపోదని అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వరకు మూడవ, నాలుగవ విడతలుగా ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇరవై వేల వరకు ప్రభుత్వం నుంచి సహాయం పొందిన వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పైలట్ గ్రామాల్లో ఆరువందలకు పైగా చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇండ్లను నిర్మించిన వారి బిల్లులను క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. పేదవాడు తాను నివశిస్తున్న పూరి గుడిసె స్థానంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే , తమ ల్యాండ్ అంటూ ఫారెస్ట్ అధికారులు గానీ, సింగరేణి యాజమాన్యం కానీ అడ్డుపడొద్దని చెప్పారు. ఇండ్ల బేస్ మెంట్ కోసం చెరువులు, కుంటల నుంచి మట్టిని తరలిస్తే రెవెన్యూ,

పోలీసు అడ్డు చెప్పకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నుంచి పేదల కోసం భూములను సేకరించి పట్టాలిచ్చారనీ , ఇందులో ఇంకా కొంత భూమి మిగిలే ఉందని దీనిని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

# గాంధీజీ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

ప్రభాత సూర్య.చండూరు: ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో చండూరు మున్సిపాలిటీ కి చెందిన గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 588 /600 మార్కులతో కారింగు దీక్షిత మునుగోడు నియోజకవర్గం మొదటి ర్యాంకును సాధించినందులకు గాను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు శాలువా కప్పి, పుష్పగుచ్ఛమును అందించి ఘనంగా సన్మానించి, అభినందించారు. అలాగే 580 మార్కులు సాధించిన శిరంశెట్టి అక్షరను, 579 మార్కులు సాధించిన కందుల దివ్యను, 575 మార్కులు సాధించిన తుమ్మల జయశ్రీని, 573 మార్కులు సాధించిన ఆలేటి శిరీషను, 572 మార్కులు సాధించిన భూతరాజు ఐశ్వర్యను, 571 మార్కులు సాధించిన నారాబోయిన కుమార స్వామిలందరిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ గాంధీజీ విద్యాసంస్థలు గత సంవత్సరం 590 మార్కులతో జిల్లా మొదటి ర్యాంకులు సాధించి, మళ్లీ ఈ సంవత్సరం కూడా 588 మార్కులను సాధించి



మునుగోడు నియోజకవర్గం లో మొదటి స్థానంలో ఉండడం గర్వకారణం అని అన్నారు. విద్యార్థులందరూ బాగా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, పుట్టిన ఊరుకు, కన్న తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్న గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యంను, ఉపాధ్యాయ బృందంను అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపాలనలో అవినీతి జరిగితే సహించేది లేదు

## మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ శిరీష నవీన్

**మిర్యాలగూడ మే 15:-( ప్రభాత సూర్య) :** తాము అధికారంలోకి వచ్చి నాలుగు నెలల కాలం మాత్రమేనని గతంలో జరిగిన అవినీతి అక్రమాలకు మాకు ఎలాంటి సంబంధం లేదని మునిసిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ అన్నారు. శుక్రవారం స్థానిక మునిసిపల్ కార్యాలయం చైర్మన్ ఛాంబర్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ హయాంలో జరిగితే సహించేది లేదన్నారు. అవన్నీ గత ప్రభుత్వ కాలంలో, గత మునిసిపల్ పాలక వర్గంలో జరిగిన పనులని ఇటీవల జరిగిన ఏసీబీ దాడుల్లో సైతం వెలుగు చూసినా అంశాలన్నీ ఆ కాలానికి సంబంధించినవేనని సుధా బాలకృష్ణ,



శిరీష నవీన్ లు తెలిపారు. ఇటీవల జరిగిన ఏసీబీ దాడుల వలన ప్రజల్లో అనేక అపోహలు వచ్చాయని వాటిని పత్రికాముఖంగా తొలగించి తమ పాలనాబద్ధమైన అంశాలను, వాస్తవాలను తెలియజేయడం తమ బాధ్యత అన్నారు. ఇటీవల మున్సిపాలిటీలో అక్రమాలు అవినీతి అంటూ వరుస కథనాలు వస్తున్నాయని వాటితో తమకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. కొన్ని పనులు నేరుగా పర్యవేక్షిస్తున్న, ఆ పనుల నిధులన్నీ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన నిధులని వారు తెలిపారు. తమ పరిధిలో లేని అంశాల పట్ల తాము మాట్లాడలేమని ప్రజలు ఎలాంటి అపోహలు నమ్మవద్దని నిజాయితీతో అవినీతికి ఆస్కారమివ్వకుండా మిర్యాల గూడ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని తెలిపారు. డంపింగ్ యార్డు నేరుగా మునిసిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ యే సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నారని ఎలాంటి అవకతవకలు జరిగే అవకాశం లేదన్నారు. భవిష్యత్తులో కూడ పట్టణ అభివృద్ధికి అనేక పథకాలు రూపొందించామని వారన్నారు.



## వానాకాలంలో రైతులు సన్న రకాలను సాగు చేసుకోవాలి

మిర్యాలగూడ మే 15:- (ప్రభాత సూర్య): జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ శుక్రవారం అడవిదేవులపల్లి మండలంలోని ఐకేపీ దాన్యం కొనుగోలు సెంటర్స్ విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామరచర్ల మండలంలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి కావడంతో ఐకేపీ సెంటర్స్ క్లోజ్ అయ్యాయన్నారు. అడవిదేవులపల్లిలో ఐకేపీ సెంటర్స్ వారం రోజులో క్లోజ్ అవుతాయన్నారు. ఇక రాబోవు వానాకాలంలో రైతులు సన్న వేసుకోవాలని రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్, మండల వ్యవసాయాధికారి ఎం. ఋష్యేంద్రమణి, దామరచర్ల మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ, కిషోర్ నాయక్, ఎఇఓలు పార్వతి, ప్రియాంక, నరేష్, పిఎసిఎస్ సీఇఓ వెంకట్ రెడ్డి , ఏపీఎం, అడవిదేవులపల్లి, రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలి

### రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**మర్రిగూడ మే 15 ప్రభాత సూర్య:** మర్రిగూడ లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కంప సాగర్ పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలి పంటల దిగుబడిని పెంచడంతోపాటు నేల



ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే తక్కువ మోతాదులో యూరియా పురుగుల మందుల రసాయనాలు వాడాలని పంటల మార్పిడి విధానాన్ని తప్పనిసరిగా పాటించాలి రైతులు శాస్త్రవేత్తల మరియు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలి తద్వారా అధిక లాభాలు పొందాలి రైతులు అవసరానికి తగ్గట్టుగా మాత్రమే ఎరువులను వినియోగించాలి అవసరం లేని విధంగా రసాయనాలు వాడకాన్ని తగ్గించాలి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడటం ప్రతి రైతు బాధ్యత అలాగే సాగునీటి వృధా చేయకుండా సంరక్షించి భావితరాలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలి సేంద్రియ వ్యవసాయం పద్ధతులను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేయవచ్చని రైతులు ప్రకృతి స్నేహపూర్వక వ్యవసాయ విధానాల వైపు అడుగులు వేయాలని రైతులకు శాస్త్రవేత్తలు వివరించారు రైతులకు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే మెలకువలు శాస్త్రవేత్తలు సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ జి శివప్రసాద్ డాక్టర్ కె సంధ్యారాణి ఏవో సాహస్ విజయ్ కుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ మలిదశ ఉద్యమకారులు అరెస్టు...



**ఆలేరు మే 15 ప్రభాత సూర్య:** తెలంగాణ మలిదశ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం రాష్ట్ర కమిటీ చలో హైదరాబాద్ పిలుపు ఇవ్వడంతో ఈ కార్యక్రమంలో పాల్గొనకుండా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ ఈ అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ఎలాంటి న్యాయం చేయలేదు కెసిఆర్ కుటుంబం పదవులు అనుభవించి వేల కోట్ల రూపాయలు సంపాదించుకోవడం జరిగిందని అన్నారు.కానీ ఉద్యమకారులను గాలికి వదిలేయడం జరిగిందని తెలిపారు.అలాగే గత రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేము అధికారులకు వస్తే 100 రోజుల్లోపు తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలము పెన్షన్ ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తయిన ఉద్యమకారుల హామీలను అమలు చేయకపోవడం సూచనీయం అని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు పెన్షన్లు ఇచ్చి వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుపు నూరి వీరేశం, రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, బడుగు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇద్దయ్య ఆశయాలు సాధిద్దాం

## సిపిఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్

**గట్టుపల్ ప్రభాత సూర్య మే15:**గట్టుపల్ మండల కేంద్రంలో అమరజీవి వరికుప్పల ఇద్దయ్య ప్రథమ వర్ధంతి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్ మాట్లాడుతూ సిద్దయ్య కలలుగన్న సమ సమాజం కోసం మనం పని చేసినప్పుడే ఆయన ఆశయాలు సాధించిన వారం అవుతామని అన్నారు. ఈ ప్రాంతంలో పేద ప్రజల కోసం అణగారిన వర్గాల కోసం అనేక పోరాటాలు నిర్వహించిన ఘనత సిపిఐ పార్టీకి ఉందని గుర్తు చేశారు. ఇద్దయ్య మరణం ఈ ప్రాంతానికి తీరనిలోటని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంతన లేకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు చలం పాండురంగారావు, కలకొండ సంజీవ,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు టేకుమట్ల లింగస్వామి,రాపోలు సత్తయ్య, అయిత రాజు లక్ష్మయ్య, సీపీఐ టౌన్ సెక్రెటరీ కారింగ్ శ్రీను, టౌన్ అసిస్టెంట్ సెక్రటరీ దుబ్బాక రాములు, సీనియర్ నాయకులు కట్ట చెన్నయ్య , బాలిమ్ లింగయ్య, సుధాకర్ రెడ్డి, కొండపల్లి ముత్యాలు, పార్టీ ప్రజానాట్యమండలి నాయకులు పల్లె గోపాల్ రెడ్డి,పరమేష్, ప్రవీణ్, ప్రజాసంఘాల నాయకులు కుటుంబ సభ్యులు తదిపర్లు పాల్గొన్నారు .

## వెల్మకన్నె గ్రామ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం జరిగింది



**గట్టుప్పల్ ప్రభాత సూర్య మే15:**గట్టుపల్ మండలం.వెల్మ కన్నె గ్రామంలో.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల.ప్రధానోపాధ్యాయులు ఆర్.బి రాములు ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల వెల్మకన్నె, కాశవారిగూడెం ప్రైమరీ స్కూల్ కలిపి మూడు పాఠశాలలు ఉమ్మడి పేరెంట్స్.మీటింగ్ ని నిర్వహించడం జరిగింది పేరెంట్స్ తగు సూచనలు సలహాలు ఇస్తూ.పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని తెలిపారు ఎస్ ఎస్ సి. 2026 లో100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించి నా టేకుమట్ల శ్రీరాములు బహుమతులు అందించారు.మొదటి స్థానం టేకుమట్ల స్ఫూర్తి 523,3000 రూపాయలు.రెండవ స్థానం దోటి నవ్య511,2000 రూపాయలు మూడవ స్థానం దోటి.కావ్య.489.1000.రూపాయలు సాధించిన విద్యార్థులను సన్మానం చేయడం జరిగింది అనంతరం గ్రామంలో బడిబాట కార్యక్రమం.ర్యాలీ తీసి గ్రామంలోని విద్యార్థులు అందరినీ మా గ్రామ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల స్వప్న రమేష్ ఉపసర్పంచ్ గంగనబోయిన మహేష్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బి. పారిజాత ,దుర్గయ్య.సీనియర్ ఉపాధ్యాయులు అద్దంకి దేవదాసు వాచస్పతి ఏ మహేష్. ఓగంటి శంకర్ శ్రీమతి ఎష్ట్ర శిరీష ,+ స్వప్న. రిజ్వానా.స్వరాజ్యం. తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం , ఎంపీ చామల ను మర్యాద పూర్వకంగా కలిసిన రఘునాథ్ యాదవ్..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** తెలంగాణ యాదవ సహకార సంస్థ లిమిటెడ్ ఛైర్మన్‌గా మారబోయిన రఘునాథ్ యాదవ్ కొత్త బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, శుక్రవారం బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వారికి పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు తీసుకున్నాను. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ పథకాల అమలు మరియు బీసీ శాఖా అభివృద్ధిపై వారితో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. యువ నాయకులు మారబోయిన రఘునాథ్ యాదవ్ కి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.





## గ్రామీణ ప్రాంత కళాకారుల కోసం 'అహర్యాస్' ఈ- కామర్స్ వెబ్ సైట్ ని ప్రారంభించిన బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**వెబ్ సైట్ నిర్వాహకులు అవని రెడ్డి మిత్ర బృందాన్ని అభినందించిన కేటీఆర్**

**మల్కాజిగిరి, ప్రభాత సూర్య :** గ్రామీణ ప్రాంతాల్లోని కళాకారులను , నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచ మార్కెట్‌తో అనుసంధానించడానికి నేరెడ్మేట్ జె జె నగర్ కాలనీ కి చెందిన దేప అవని రెడ్డి, ఆమె మిత్ర బృందం తయారు చేసిన 'అహర్యాస్' ఈ కామర్స్ వెబ్ సైట్ ని బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కే టి ఆర్ మాట్లాడుతూ భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలలోని కళాకారులు తయారుచేసే వస్తువులను నేరుగా అంతర్జాతీయంగా వినియోగదారులకు చేరవేయడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. దీని ద్వారా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా కళాకారులకు సరైన గుర్తింపు, ఆదాయం కల్పించడం,భారతీయ సంస్కృతిని, హస్తకళలను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావచ్చు అన్నారు. ఈ వెబ్సైట్ ద్వారా విరు చేసే కార్యక్రమం పర్యావరణానికి మేలు చేసే జీవనోపాధిని ప్రోత్సహించడం మరియు గ్రామీణ ప్రాంతాల వారి ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తుందన్నారు. యువత ప్రభుత్వ ఉద్యోగాలు, రంగాలపై ఆధారపడకుండా తమకు నైపుణ్యం ఉన్న రంగంలో అవని రెడ్డి లాగా రాణించాలని కేటీఆర్ సూచించారు. తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసే విధంగా కృషి చేస్తున్న అవని రెడ్డి మిత్ర బృందానికి అభినందనలు తెలిపారు.

## సమ్మర్ క్యాంప్, రెమడియల్ తరగతులను పరిశీలించిన ఎంఈఓ ధర్మనాయక్



**మిర్యాలగూడ మే :-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు , ఎస్ఎస్సి విద్యార్థుల రెమడియల్ తరగతులను శుక్రవారం మిర్యాలగూడ మండల విద్యాధికారి డి.ధర్మానాయక్ సందర్శించారు. సమ్మర్ క్యాంపులో విద్యార్థులు వివిధ రకాలైన క్యారం బోర్డులు, చెస్, రింగ్ బాల్, డ్రాయింగ్, ఎంబ్రాయిడరీ అల్లికలు మొదలైన అనేక రకాలైన కార్యక్రమాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమిడీయల్ తరగతులలో ఉపాధ్యాయులు బోధన అందిస్తున్నారు. అవకాశాలను విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలని ఎంఇఓ కోరారు. కార్యక్రమంలో బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు డీజిల్ తగ్గించాలని ఆటోకు తాడుగట్టి లాక్కుంటూ సిపిఐ నిరసన



**మిర్యాలగూడ , మే 15:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ సాగర్ రోడ్డులో ఆటోకు తాడుగట్టి లాక్కుంటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను యుద్ధప్రాతిపదికన తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. పెట్రోల్ లీటర్ కు 3 రూపాయల 39 పైసలు డీజిల్ 3 రూపాయల 24 పైసలు పెంచి వాహనదారులు, రైతులు, ప్రజలపై నిత్యవసర వస్తువుల సరుకులపై ఎక్కువగా ప్రభావం పడే పరిస్థితి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనాలోచిత ఆలోచనల వల్లే పరిస్థితి వచ్చిందని కేంద్ర ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. రైతులు ఖరీఫ్ పంటకు సిద్ధమయ్యే తరుణంలో డీజిల్ పెంచడం వలన రైతులపై ఎక్కువ భారం పడే పరిస్థితి ఉందన్నారు. డీజిల్ పెరగడం వలన రవాణా వ్యవస్థ మీద ప్రభావం పడి నిత్యావసర వస్తువుల సరుకులు, కూరగాయలు, పండ్లు, ఫలాల ధరలు ధరలు పెరిగి సామాన్యులపై గుదిబండగా మారనున్నాయన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శులు జిల్లా యాదగిరి పోలేపల్లి ఉదయ్ కుమార్ మండల సమితి సభ్యులు గువ్వల మట్టయ్య, జమ్ముల కోటయ్య, భాస్కర్ల పరమేష్, దోనేటి వెంకన్న, శుద్ధ బోయిన రాములు, ఎస్కే రహీం, బంటు దేవివరప్రసాద్, సిహెచ్ రమేష్, రఘు పాల్గొన్నారు

# చౌటుప్పల్లో నీటి ఎద్దడి కలగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి

- మున్సిపల్ కార్యాలయంలో అత్యవసర కౌన్సిల్ సమావేశం....
- రాజకీయాలకతీతంగా అన్ని వార్డులో నీటి సరఫరా జరిగేలా చూడాలి...
- యాదాద్రి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు
- ప్రైవేట్ బోర్ల లీజు,అదనపు ట్యాంకర్ల ఏర్పాటు...
- మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్





చౌటుప్పల్,మే15, ప్రభాత సూర్య : చౌటుప్పల్ ప్రజలకు వేసవిలో నీటి ఎద్దడి కలగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని యాదాద్రి జిల్లా జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు భాస్కర్ రావు అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశంను నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాల నేపథ్యంలో జరిగిన ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, స్థానిక ఆర్డిఓ వి.శేఖర్ రెడ్డి తో కలిసి వార్డుల వారీగా తాగునీటి సమస్యలపై కౌన్సిలర్లతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా ప్రజలకు ఎటువం టి తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ యంత్రాంగంపై ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వార్డులలో సమానంగా నీటి సరఫరా జరిగేలా చూడాలని చైర్‌పర్సన్‌కు సూచించారు. నీటి ఎద్దడి తలెత్తకుండా మున్సిపల్ కమిషనర్,ఏఈ క్షేత్రస్థాయిలోని వాటర్ మెన్లతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అవసరమైతే ప్రైవేట్ బోర్ల లీజు, అదనపు ట్యాంకర్ల ఏర్పాటు: చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. చౌటుప్పల్ పట్టణంలో నీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇప్పటికే అన్ని వార్డుల్లో సమృద్ధిగా నీరు ఉన్న బోర్లను గుర్తించామని కలెక్టర్కు తెలిపారు. అవసరమైన చోట ప్రైవేట్ బోర్లను లీజుకు తీసుకోవడం జరిగిందని, అదనంగా మరో 6 నీటి ట్యాంకర్లను కూడా లీజుకు తీసుకుని ప్రజలకు నీటి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ మాట్లాడుతూ.. అదనపు కలెక్టర్ ఆదేశానుసారం ప్రజా ప్రతినిధుల సూచనలు, సలహాలు తీసుకుంటూ ప్రజలకు నీటి కొరత లేకుండా మా టెక్నికల్ టీం, వాటర్ మెన్ లతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఆర్ఓ అంజయ్య, ఏఈ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, టీడబ్ల్యూఐ సంతోష్ కుమార్, వాటర్ మెన్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి వాలీబాల్ శిక్షణలో పాల్గొన్న చిన్నారులకు టీ షర్టులను అందజేసిన ఎమ్మెల్సీ కే శంకర్ నాయక్

మిర్యాలగూడ, మే 15:-( ప్రభాత సూర్య): ఎన్ వి ఆర్ ట్రస్ట్ , బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జి జె సి గ్రౌండ్ లో వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరంలో క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరం నిర్వహించటం చాలా సంతోషకర విషయం అన్నారు . ఈ క్యాంపులో క్రీడాకారులకు 250 టీషర్ట్స్, ప్రతిరోజు 5000 రూపాయల అల్పాహారం క్రీడాకారులకు ఇవ్వడం చాలా గర్వకారణం అని అన్నారు ఎన్ వి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి ఎంత ఎత్తు ఎదిగిన ఒక క్రీడాకారుడుగా ఇట్లాంటి కార్యక్రమాలు చేయడం చాలా అభినందించగల అన్నారు. అదేవిధంగా క్రీడాకారులు ప్రతినిత్యం ప్రాక్టీస్ చేస్తూ జాతీయ స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నానని తెలియజేయడం జరిగింది. ఫౌండేషన్ అధ్యక్షులు క్రీడాకిట్ల దాత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి ,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి ఆరో వార్డు కౌన్సిలర్



అడావత్ అశోక్ కౌన్సిలర్ సైదులు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజారుద్దీన్ 25 వ వార్డు కాంగ్రెస్ ఇన్చార్జి జానకిరామ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు గుడిపాటి కృష్ణ , కే వెంకటేశ్వర్లు యాదవ్ ఫిజికల్ డైరెక్టర్ శిక్షకులు నాగరాజు, గడగోజు అశోక చారి, భీమేష్, లక్ష్మణ్, సతీష్ ,మహేష్ జనార్దన్ రెడ్డి ఫిజికల్ డైరెక్టర్, బిఎల్ఆర్ బ్రదర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెట్రోల్,డీజిల్ ధరల పెంపుతో ప్రజలనునట్టేట ముంచుతున్న మోడీ ప్రభుత్వం..

### కార్పొరేట్ దోపిడీకి కేంద్రం దాసోహం..

### సీపీఐ నేత పానుగంటి పర్వతాలు ..




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గ సిపిఐ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశ ప్రజలపై మరోసారి పెట్రోల్, డీజిల్ ధరల భారం మోపుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచే ప్రయత్నం చేస్తోందని ఆయన మండిపడ్డారు.ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్న సమయంలో ఇంధన ధరల పెంపు సామాన్య ప్రజలపై మరింత భారంగా మారిందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో రవాణా ఛార్జీలు పెరిగి కూరగాయల నుంచి కిరాణా సరుకుల వరకు అన్ని వస్తువుల ధరలు అమాంతం పెరుగుతున్నాయని పేర్కొన్నారు.వ్యవసాయ రంగంలో డీజిల్ వినియోగం ఎక్కువగా ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆటో కార్మికులు, లారీ డ్రైవర్లు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి ప్రజలు జీవన సంక్షోభంలోకి నెట్టబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినా దేశంలో మాత్రం ఇంధన ధరలను తగ్గించకుండా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రజల రక్తాన్ని పీల్చి కార్పొరేట్ మిత్రులకు లాభాలు చేకూర్చే విధానాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచిపోయి "అచ్చే దిన్" పేరుతో ప్రజలను మోసం చేసిన బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు పన్నుల పేరుతో ప్రజల జేబులు ఖాళీ చేస్తోందని విమర్శించారు. వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని సిపిఐ డిమాండ్ చేసింది.లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యపరుస్తూ పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని పానుగంటి పర్వతాలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి. రామకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కె. వెంకటస్వామి, శేరిలింగంపల్లి కార్యదర్శి చందు యాదవ్, కె. ఖాసీం, జటి శ్రీనివాస్, బి. నారాయణ, ఎం. వెంకటేష్, నరసమ్మ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన. పెట్రోల్. గ్యాస్ .సిలిండర్ ధరలను తగ్గించాలి.. నీలం పద్మ వెంకట్ స్వామి...

**ఆలేరు మే 16 ప్రభాత సూర్య..:** యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి విలేకరులతో మాట్లాడుతూ 5 రాష్ట్రాల ఎలక్షన్స్ అయిపోగానే కేంద్రంలో అధికారంలోఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తూ పెట్రోల్ పై3 రూపాయలు. డీజిల్ పై3 రూపాయలు. ఎల్పిజిగ్యాస్ పై 2 రూపాయల/ ధరలను పెంచడం ప్రజలపై మరింత భారంగా మారిందని నీలం పద్మ అన్నారు. 5 రాష్ట్రాల ఎలక్షన్స్ అయిపోయిన తరువాత ధరలను పెంచను అని చెప్పి మాట తప్పారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు పెరిగిన ఇంధన ధరలతో సామాన్య ప్రజలపై తీవ్ర ప్రభావం. ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పెంచిన పెట్రోల్. డీజిల్. గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లేకపోతే మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడుతామని నీలం పద్మ హెచ్చరించారు.

# నెరేళ్ల చెరువు సుందరీకరణ పనులను పరిశీలించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడా విలేజ్‌లో ఉన్న నెరేళ్ల చెరువులో జరుగుతున్న అభివృద్ధి, సుందరీకరణ పనులను పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి సి బాలకృష్ణ ,మాజీ కార్పొరేటర్లు హమీద్ పటేల్,నార్నె శ్రీనివాసరావు , రవీందర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ, నెరేళ్ల చెరువును పర్యావరణ హితంగా, ప్రజలకు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. చుట్టుపక్కల కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేక యూ జి డి మళ్లింపు పైప్‌లైన్ నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. చెరువు కలుషితం కాకుండా సంరక్షిస్తూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. చెరువు కట్ట పునరుద్ధరణ, అలుగు మరమ్మత్తులు, కట్ట బలోపేతం, ఫెన్సింగ్ ఏర్పాటు, వాకింగ్ ట్రాక్ నిర్మాణం వంటి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపడతామని తెలిపారు. పనుల్లో ఎక్కడా రాజీపడకుండా, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించి శుభ్రపరిచినట్లు గుర్తుచేస్తూ, స్థానిక ప్రజల సమస్యలను పరిగణలోకి తీసుకుని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దోమల సమస్య, అనారోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని చెరువును పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా చెరువులను కబ్జాలకు గురికాకుండా పరిరక్షించడం, సుందరీకరణ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. తామర పువ్వుల పెంపకం, పచ్చదనం, వాకింగ్ ట్రాక్‌లతో ప్రజలకు చక్కటి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పిస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బండి భగీరథుడిని రక్షించడమే మనుధర్మ శాస్త్రమా :ఐద్వా నేత అరుణ



**మిర్యాలగూడ మే 15:-( ప్రభాత సూర్య):** మనుధర్మ శాస్త్రాన్ని నిత్యం వల్లించే బిజెపి నాయకులు బండి భగీరథను రక్షించమని ఆ శాస్త్రం చెబుతుందా అని ఐద్వా వన్ టౌన్ కార్యదర్శి అరుణ ప్రశ్నించారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మహిళలు అర్ధరాత్రి పూట ఒంటరిగా నడిచిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్రం అని గాంధీ మహాత్ముడు పుట్టిన దేశంలో బండి భగీరథ లాంటి వ్యక్తి తిరగడం సిగ్గుచేటైన విషయమన్నారు. బాలికపై లైంగిక దాడికి పాల్పడిన బండి సంజయ్ కుమారుడి మనుధర్మ శాస్త్రాన్ని నిత్యం వల్లించే బిజెపి నాయకులు బండి భగీరథను రక్షించమని ఆ శాస్త్రం చెబుతుందా అని ఐద్వా ఒన్ టౌన్ కార్యదర్శి అరుణ ప్రశ్నించారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మహిళలు అర్ధరాత్రి పూట ఒంటరిగా నడిచిన్నాడే దేశానికి నిజమైన స్వాతంత్రం అని గాంధీ మహాత్ముడు కోరిన దేశంలో బండి భగీరథ లాంటి వ్యక్తి తిరగడం సిగ్గుచేటైన విషయమని వారన్నారు. బాలికపై లైంగిక దాడికి పాల్పడిన బండి సంజయ్ కుమారుడిని ఇంతవరకు అరెస్టు చేయకపోవడం విచారకరమన్నారు. బాధితురాలు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్కు వెళితే వారు వ్యవహరించిన తీరు దారుణంగా ఉందని వారు విమర్శించారు. నిందితులు కరీంనగర్లో బాధితురాలిపైనే హనీ ట్రాప్ కేసు పెట్టేవరకు పోలీసులు వేసి ఆ తర్వాత ఫిర్యాదు స్వీకరించడం చట్టాన్ని తమకు అనుకూలంగా ఉపయోగించుకోవడమేనని విమర్శించారు. గతంలో దేశాన్ని కుదిపివేసిన హా త్రాస్, ఉన్నావో కేసుల్లో బిజెపి ప్రభుత్వాలు ఏ విధంగా అయితే నిందితులను కాపాడే ప్రయత్నం చేశాయో ఇప్పుడు కూడా అదే ధోరణి కల్పిస్తుందని వారు తెలిపారు. బాధ్యురాలికి అండగా నిలవాల్సిన ప్రభుత్వం పోలీసులు నిందితులకు పక్షాన నిలబడడం సరికాదన్నారు. పోలీసులు అధికార పార్టీకి లొంగకుండా కేస్ నమోదు చేసి మహిళల గౌరవాన్ని కాపాడాలని కోరారు. బాధితురాలు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్కు వెళితే వారు వ్యవహరించిన తీరు దారుణంగా ఉందని వారు విమర్శించారు. నిందితులు కరీంనగర్లో బాధితురాలిపైనే హనీ ట్రాప్ కేసు పెట్టేవరకు పోలీసులు వేసి ఆ తర్వాత ఫిర్యాదు స్వీకరించడం చట్టాన్ని తమకు అనుకూలంగా ఉపయోగించుకోవడమేనని విమర్శించారు. గతంలో దేశాన్ని కుదిపివేసిన హాత్రాస్, ఉన్నావో కేసుల్లో బిజెపి ప్రభుత్వాలు ఏ విధంగా అయితే నిందితులను కాపాడే ప్రయత్నం చేశాయో ఇప్పుడు కూడా అదే ధోరణి కల్పిస్తుందని వారు తెలిపారు. బాధ్యురాలికి అండగా నిలవాల్సిన ప్రభుత్వం పోలీసులు నిందితులకు పక్షాన నిలబడడం సరికాదన్నారు. పోలీసులు అధికార పార్టీకి లొంగకుండా కేసు నమోదు చేసి మహిళల గౌరవాన్ని కాపాడాలని కోరారు.

# గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోండి

సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి.. ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి





**సంస్థాన్ నారాయణపురం, మే 15(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో ప్రజా పాలన- ప్రగతి ప్రాణాలిక లో భాగంగా గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయాభివృద్ధికి ప్రభుత్వ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. రానున్న రోజుల్లో డిజిటల్ లైబ్రరీగా తీర్చిదిద్దడానికి తమ వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సురపల్లి వెంకటేష్ నేత , పందుల యాదగిరి గౌడ్, కట్ల వనజ భాస్కరాచారి, నీల అనిత శంకర్ ముదిరాజ్, సింగపంగా ప్రశాంతి రమేష్, మహమ్మద్ అలీమా యూసఫ్ ఖాన్, గ్రంథాలయ పాలకురాలు గంగాపురం ఉదయశ్రీ, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, రిపోర్టర్ గంగాపురం సాయి గౌడ్, సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగులు గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు

చౌటుప్పల్,మే15, ప్రభాత సూర్య : నిరుద్యోగులు గ్రంథాలయంలోని కాంపిటేటివ్ పుస్తకాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని స్థానిక సంస్థల ఆత్మ కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గ్రంథాలయాన్ని గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు ఆర్డీవో వి శేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ లతో కలిసి సందర్శించారు. గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 11 నుండి 17 వరకు జరిగే విద్యా వారోత్సవాలను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులు గ్రంథాలయంలో పుస్తకాలను సద్వినియోగం చేసుకొని,ఉన్నత స్థాయి ఉద్యోగాలు సంపాదించుకోవాలని అయన ఆకాంక్షించారు. అలాగే పట్టణంలోని విద్యావంతులు ప్రతి ఒక్కరూ ప్రతిరోజు గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. అనంతరం గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన కొనని వెంకటేశం, వై సూర్య, బీ.తరుణ్ కుమార్ లను అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి శేఖర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ ముగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోసిక వినయ్ కుమార్, గ్రంథాలయ కార్యదర్శి ఎం సుధీర్ లు పాల్గొన్నారు.

# పెట్రోల్,డీజిల్ ధరలు పెంచడం వల్ల సామాన్యులపై తీవ్ర భారం

## బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (మే 15)ప్రతినిధి :** దేశవ్యాప్తంగా పెట్రోల్ మరియు డీజిల్ పై మూడు రూపాయలపైన పెంచడం పట్ల బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయిపోగానే కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా సామాన్యుడు నడ్డి విరిచిందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగి సామాన్యులు, రైతులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రవాణా ఛార్జీలు పెరగడంతో అన్ని రంగాలపై ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించాలని, ప్రజలపై భారాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలని లింగం గౌడ్ డిమాండ్ చేశారు.

# కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేసిన లిఎమ్మెల్యే బి ఎల్ ఆర్



మిర్యాలగూడ మే 15:-( ప్రభాత సూర్య): మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో శుక్రవారం దామరచర్ల మండలానికి చెందిన లబ్ధి దారులకుసందర్భంగా లబ్ధి దారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ లబ్ధి దారుల కుటుంబ సభ్యులకు, నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, సర్పంచ్ లు, వార్డ్ మెంబెర్స్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప సర్పంచ్ కృష్ణా గౌడ్ జన్మదిన వేడుకలు



**ప్రభాత సూర్య నర్సాపూర్ మే15:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గోవింద్ రాజ్ పల్లి పంచాయతీ ఉప సర్పంచ్ కాలాలి కృష్ణా గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం గోవింద్ రాజ్ పల్లి సర్పంచ్ బండమీది రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని కేకు కట్ చేసి ఉప సర్పంచ్ కృష్ణా గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండమీది రాజు మాట్లాడుతూ ఉప సర్పంచ్ కృష్ణా గౌడ్ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని కోరారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు తెలిపారు. అనంతరం కృష్ణా గౌడ్ మాట్లాడుతూ తన మీద అభిమానంతో ఇంత పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించినందుకు సర్పంచ్ బండమీది రాజు కు,వార్డు సభ్యులకు గ్రామ యువకులకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా తన జన్మదినం సందర్భంగా ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మర్రిగూడ కోళ్ల ఫారం నిర్మాణం పై ఎమ్మెల్యేకు ఫిర్యాదు....



మర్రిగూడ మే 15 ప్రభాత సూర్య: మర్రిగూడ మండలం దామర భీమనపల్లి గ్రామంలో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న కోళ్ల సారాన్ని నిలిపివేయాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. కోళ్ల ఫారం నిర్మాణం వల్ల గ్రామంలో ఈగల బెడద ఎక్కువైందని రోగాల బారిన పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వారు వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడడం జరిగింది అతి తొందర్లో సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కర్నాటి వెంకటేష్, అచ్చిని సైదులు, జిల్లా అశోక్, రాహుల్ రెడ్డి,నరసింహా, సాయికుమార్ పాల్గొన్నారు...



# ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**అమీన్పూర్, మే 15,ప్రభాత సూర్య :** నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో గల లేక్ వ్యూ కాలనీలో శుక్రవారం రక్షిత మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో నూతన బోర్లు, ట్యాంకర్లు సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ, జలమండలి జిఎం శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం శివ, ఇంజనీరింగ్ డిఈ వెంకటరమణ, కాలనీ అధ్యక్షుడు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎడుమోటలపల్లె వైకుంఠధామానికి వడ్ల కొనుగోలు కేంద్రానికి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు



**పెగడపల్లి మే 15 (ప్రభాత సూర్య):** పెడపల్లి మండలం ఏడు మోట ల పల్లె వైకుంఠధామానికి వడ్ల కొనుగోలు కేంద్రానికి విద్యుత్ సౌకర్యం పెగడపల్లి మండలం విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ బాలునాయక్ , సిబ్బంది పరుశు రాంఆధ్వర్యంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ బిగించారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగవత్ జీవన్ నాయక్, గ్రామ సర్పంచ్, మ్యాక సుధాకర్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శి రజని కుమార్, గ్రామ పెద్దలు అజ్మీర హరిలాల్ నాయక్, నాగవత్ తిరుపతి నాయక్, అజ్మీర రాజేశంనాయక్, అజ్మీర రామా నాయక్, నగవత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు లైన్ ఇన్స్పెక్టర్ బాలు నాయక్ కు రైతులు గ్రామస్తులు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు

# పటాన్చెరువు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జన్మదిన సందర్భంగా అనాధ ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు

## అన్నదాన కార్యక్రమం చేసిన,ఎం. కే. వై .ఫౌండేషన్ బృందం



**పటాన్చెరు, మే 15,ప్రభాత సూర్య :** పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జన్మదిన సందర్భంగా పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలోని శివానగర్ వద్ద గల శిరీష మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ నందు, ఎం. కే. వై.ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మెట్టు కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా, ఎం కే. వై.ఫౌండేషన్ బృందం వారు ఆశ్రమంలోని పిల్లల చేత కేక్ కట్ చేయించి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు, అనంతరం ఆశ్రమంలోని పిల్లలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ సహోదరులు మెట్టు ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జన్మదిన సందర్భంగా శిరీష మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ నందు గల పిల్లలతో పాటు మెట్టు కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను, ఎం కే. వై.ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఆడంబరాలకు పోకుండా ఇలా అనాధ పిల్లల మధ్య పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మెట్టు ఎల్లేష్ యాదవ్, ఆల్విన్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ , మాజీ వార్డ్ కమిటీ మెంబర్ నవీన్ రెడ్డి,కార్ రాజు, మెట్టు కళ్యాణ్ యాదవ్ , సన్నీ యాదవ్ , అఫ్జల్ ,ఎం. కే. వై.ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీ జే పీ వత్తిడి వల్లనే బండి సాయి భగీరథ్ ను అరెస్టు చేయకుండా

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాపాడుతుంది...

**ఆలేరు మే 15 ప్రభాత సూర్య:** అధికార పార్టీలో మంత్రి కొడుకైనా,తన మనుషులెవరైనా ఎలాంటి నేరానికి పాల్పడినా, తప్పులు చేసినా చట్టం వారికి చుట్టం అవుతుంది.ఆర్.సీత, పీ ఓ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి. సామాన్య మహిళలపై,మైనర్ బాలికలపై అత్యాచారాలు,హత్యలు చేసిన వారికి చట్టం వారికి చుట్టం అవుతుందని,ఈ నేపథ్యంలోనే పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేంద్ర హోమ్ మంత్రి బండి సంజయ్ కొడుకు సాయి భగీరథ్ ను అరెస్టు చేయకుండా బీ జే పీ తీవ్రమైన వత్తిడి తేవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం సాయి భగీరథ్ ను కాపాడుతున్నదని ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆర్.సీత స్పష్టం చేశారు.శుక్రవారం నాడు ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో మైనర్ బాలికపై అత్యాచారాన్ని ఖండిస్తూ, బండి సాయి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ)ఆధ్వర్యంలో మందనపల్లి లో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీత మాట్లాడుతూ,పోలీస్ సహాయ మంత్రి అంటే ప్రజలకు సహాయం చేసే విధంగా ఉండకుండా,ప్రజలకు రక్షణ కల్పించకుండా తన ఆచరణ అంతా రెచ్చగొట్టే ప్రసంగాలతోనే సరిపోతుందని,ఈలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యానాల వల్లనే తన కొడుకు అసభ్యకరమైన ప్రవర్తన,ఆచరణ ఉన్నదని,అందులో భాగమే మైనర్ బాలికపై అత్యాచారమని అన్నారు. మైనర్ బాలికపై అత్యాచారం చేసిన భగీరథ్ స్థానంలో ఒక ముస్లిం యువకుడు,లేక ఒక సామాన్యుడు ఉంటే బీ జే పీ వాళ్ళు ఈ పాటికి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసేవాళ్ళని,పోలీస్ ల పై తమ ప్రభుత్వ పలుకుబడిని ఉపయోగించి విచ్చలవిడిగా దాడులకు పాల్పడేవారని అన్నారు. అట్టడుగు వర్గాల మహిళలపై,దళితులపై, సామాన్య,మధ్యతరగతి మహిళలపై అత్యాచారాలు జరిగితే న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు పోతే చట్టాలు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,పోలీస్ లు ఏమీ చేయకుండా,తిరిగి బాధితులనే బద్నాం చేస్తూ,అక్రమ కేసుల్లో యిరికిస్తారని,ప్రభుత్వం క్షణాలలో అరెస్టులు, ఎన్ కౌంటర్ లు,అక్రమ కేసులు నమోదు చేయడం జరిగేదని అన్నారు.చట్టం సామాన్యులకు ఒక తీరు,అధికార పార్టీలకు,సంపన్నులకు, అరాచక శక్తులకు మరో తీరుగా చట్టాలు కొనసాగుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు,మరియు మదనపల్లి గ్రామ ఉపసర్పంచ్ పద్మ శశిరేఖ, జిల్లా నాయకురాలు తమ్ముడి మాధవి, తమ్ముడి ఉమా, కడకంచి అనిత, ధార సుగుణ, పద్మ సుస్మిత, మారెబోయిన శ్రీలత,దొప్ప పావని,భవాని,దడిగే సిద్ధమ్మ,సి.హెచ్.కృతిక, నీలం అందాలు కడకంచి సత్తెమ్మ,లక్ష్మీ ప్రసన్న,తనీషా, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,పీ డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఉదయ్,ఐ ఎఫ్ టి యు, ఏ ఐ కె ఎమ్ ఎస్ నాయకులు తమ్ముడి అంజయ్య, డొంకెన శ్రీహరి, దార యాదగిరి, కడకంచి బీరయ్య కడకంచి సత్యనారాయణ, కుర్రి మార్కండేయ,కడకంచి రమేష్ కల్లెపు నిశాంత్ ఉదయ భాస్కర్, సుంచు రాములు కర్రే స్వామి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పోలీసు అకాడమీతో గీతం కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ అవగాహనా ఒప్పందం

**పటాన్చెరు, మే 15,ప్రభాత సూర్య :** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి) శుక్రవారం రాజా బహద్దూర్ వెంకట్ రామిరెడ్డి (ఆర్బీవీఆర్ఆర్) తెలంగాణ పోలీసు అకాడమీతో అవగాహనా ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. విద్యా సంస్థలు, చట్ట అమలు సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేస్తూ కుదుర్చుకున్న ఈ ఎంవోయూ పత్రాలను పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్, గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ లాంఛనంగా పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఆ ఇద్దరు ప్రముఖులు మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యాన్ని స్వాగతించారు. విధాన పరిశోధన, పరిపాలన అధ్యయనాలు, నాయకత్వ అభివృద్ధి, సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహించడంలో పోలీసు శిక్షణా సంస్థలు, విద్యా సంస్థల మధ్య సహకార కార్యక్రమాల ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు.ప్రజా విధానం, పరిపాలన, నాయకత్వం, చట్ట అమలు పద్ధతులు వంటి కీలక రంగాలలో జ్ఞాన మార్పిడిని సులభతరం చేయడం, సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ భాగస్వామ్యం యొక్క లక్ష్యం. ఈ సహకారంలో భాగంగా, రెండు సంస్థలు కలిసి పోలీసు అధికారులు, సిబ్బంది కోసం శిక్షణా కార్యక్రమాలు, కార్యశాలలు, చర్చాగోష్ఠులు, సమావేశాలను నిర్వహిస్తాయి. పోలీసు అకాడమీలోని శిక్షణా కార్యక్రమాలకు కె.ఎస్.పి.పి. అధ్యాపకులు తమ విద్యా నైపుణ్యాన్ని అందిస్తారు. అదే సమయంలో ఈ అవగాహన ఒప్పందం అధ్యాపకులు, నిపుణులు, వనరుల వ్యక్తుల మార్పిడికి కూడా వీలు కల్పిస్తుంది. ఈ సహకారం సైబర్ చట్టం, సైబర్ భద్రత, మానవ హక్కులు, రాజ్యాంగ చట్టం, ప్రజా విధానం, పరిపాలన, నాయకత్వం, నిర్వహణ వంటి కీలక రంగాలపై దృష్టి సారిస్తుంది. ఈ చొరవ, వృత్తిపరమైన విద్యను బలోపేతం చేయడానికి, సమకాలీన పరిపాలన, పోలీసింగ్ సవాళ్లకు అంతర్-విషయ విధానాలను ప్రోత్సహించడానికి ఉన్న ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. తొలుత, తెలంగాణ పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఇన్-సర్వీస్) జి.కవిత స్వాగతోపన్యాసం చేస్తూ, వృత్తి విద్యాభ్యాసం, ప్రజా విధాన భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో సంస్థాగత భాగస్వామ్యాల ప్రాముఖ్యతను ప్రధానంగా ప్రస్తావించారు. తెలంగాణ పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఓడీ) పి. శ్రీరామమూర్తి వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమానికి కె.ఎస్.పి.పి. తరఫున జనరల్ మేనేజర్ (ప్రోగ్రామ్స్) శివాంగి శర్మ, ప్రోగ్రామ్స్ మేనేజర్ (ఎంపీపీ) శివాంగి పాండే తదితరులు హాజరయ్యారు.



## ఏకల్ అభియాన్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక శిక్ష వర్గ

**ప్రభాత సూర్య నర్సాపూర్ మే15:** మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వత్సల్ గురుకుల విద్యాలయంలో శుక్రవారం ఏకల్ అభియాన్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక శిక్ష వర్గ నైపుణ్య వర్గ ఘనంగా నిర్వహించారు. ఈ వర్గ 15 నుండి 19 వ తారీకు వరకు 5 రోజుల పాటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రాథమిక వర్గ కు తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక నుండి కార్యకర్తలు శిక్షణ పొందటానికి వచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ రోజు వర్గ శిక్ష ప్రారంభం అయినట్లు తెలిపారు.ప్రాథమిక శిక్ష వర్గ ను ఆర్ ఎస్ ఎస్ కార్య వవ్ ఓంకార్ ముక్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బుచెష్ యాదవ్,బీజేపీ రాష్ట్ర నాయకులు రఘు వీరా రెడ్డి,గోడ రాజేందర్,కౌన్సిలర్ నిరంజన్ దాస్,నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం,నాయకులు పైడి శ్రీధర్ గుప్త,గురుకుల డైరెక్టర్ సురేష్,ప్రిన్సిపాల్ బాల జ్యోతి ,తదితరులు పాల్గొన్నారు.







# మినీ బ్రాండెడ్ వస్త్ర దుకాణం షాపు ప్రారంభం

**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణ కేంద్రం ప్రకాశం బజార్, ఓల్డ్ కలెక్టరేట్ కార్యాలయ సమీపంలో వైట్ హౌస్ పక్కన శుక్రవారం నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ, నల్గొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి,షాప్ నిర్వాహకులు అబ్దుల్ అబ్దుల్ గఫార్ లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ పట్టణంలో ఏకైక మినీ బ్రాండెడ్ దుకాణం తీసుకొచ్చినందుకు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క షాపులో చిన్నపిల్లల ప్రత్యేక ప్యాషన్ దుస్తులు లభించునని, వివిధ రకాల బ్యాగులు, కళ్లద్దాలు లభించునని, కస్టమర్లకు నాణ్యతకు, నమ్మకానికి మారుపేరు మినీ బ్రాండెడ్ అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ యొక్క షాపును సందర్శించి ధరలు కూడా హోల్ సేల్ రేట్లు అతి చౌకగా లభించునని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రజలు , అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు తెలిపారు. ఈ కార్యక్రమంలో షనాజ్, ఆనస్, అఫ్రార్ ఖాన్, నదీమ్, ఆదిల్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాక్సీలతో పోరు: ఇరాన్ రణతంత్రం తీరు

## హమాస్, హెజ్బొల్లా, హౌతీలు – ఇరాన్ అమ్ములపొదిలో అస్త్రాలు

**ఇజ్రాయెల్‌పై దాడులు ఇరాన్ నుంచే కాకుండా – పాలస్తీనా, లెబనాన్, యెమెన్, అప్పుడప్పుడు ఇరాక్ నుంచీ ఎందుకు జరుగుతున్నాయి? ఇవన్నీ యాదృచ్ఛికమా, లేక ఒక పెద్ద వ్యూహంలో భాగమా? దీనికి సమాధానం 'పరోక్షయుద్ధం' అనే యుద్ధతంత్రంలో దాగి ఉంది. దీన్నే పత్రికా పరిభాషలో ప్రాక్సీ వార్ లేదా ఎసిమ్మెట్రిక్ వార్ ఫేర్ అని పిలుస్తారు. పరోక్షయుద్ధం అంటే – ఒక దేశం తన సైన్యాన్ని నేరుగా రంగంలోకి దించకుండా, తనకు అనుకూలమైన సాయుధదళాల ద్వారా ప్రత్యర్థులపై దాడులు చేయించడం. దీని వల్ల అంతర్జాతీయ విమర్శలను కొంతవరకు తప్పించుకోవచ్చు; బాధ్యతను కూడా తగ్గించుకోవచ్చు. అయితే, ఇవన్నీ తాత్కాలిక ప్రయోజనాలే! ఈ యుద్ధవ్యూహం యొక్క ముఖ్యలక్ష్యం సంపూర్ణవిజయం కాదు – ప్రత్యర్థిని అలసటకు గురిచేయడం, వారి ఆయుధాలను, ఆర్థిక వనరులను హరించడం, దృష్టిని మళ్లించడం.**

అణ్వస్త్రయుగంలో ప్రత్యక్షయుద్ధం అత్యంత ప్రమాదకరం కావడంతో, ఇరాన్ తన ప్రత్యర్థిపై ఈ వ్యూహాన్ని ప్రయోగిస్తోంది. దీనిని సమగ్రంగా అర్థం చేసుకోవాలంటే పాలస్తీనా, లెబనాన్, యెమెన్ ప్రాంతాల నుండి ఇజ్రాయెల్ పై జరుగుతున్న ముప్పేటదాడుల పూర్వాపరాలు తెలుసుకోవాలి.

ఇజ్రాయెల్‌కు అత్యంత సమీపంగా ఉన్న సాయుధదళం – పాలస్తీనా లోని హమాస్. అరబిక్ భాషలో 'హమాస్' పదం ఉత్సాహం లేదా ప్రతిఘటనాస్ఫూర్తిని సూచిస్తుంది. ఇజ్రాయెల్ పట్ల హమాస్ శత్రుత్వం ఇరాన్ రంగం లోకి రాకముందే ప్రారంభమైంది. హమాస్ వంటి సంస్థలు మరియు ఇరాన్ – ఇజ్రాయెల్ స్థాపనను, న్యాయంగా అరబ్బులకు దక్కవలసిన పాలస్తీనా భూభాగంపై యూదుల దురాక్రమణగా భావిస్తాయి. చారిత్రకనేపథ్యం లోకి వెళితే – ప్రస్తుతం ఇజ్రాయెల్ ఉన్న ప్రాంతంలో ఒకప్పుడు అరబ్ జాతికి చెందిన మొహమ్మదీయులు, క్రైస్తవులు మరియు యూదులు నివసించేవారు. కొన్ని అంతర్జాతీయ ప్రకటనలు, ప్రణాళికల ద్వారా – ఆ ప్రాంతాన్ని అరబ్ మరియు యూదుదేశాలుగా విభజించాలని ప్రతిపాదించబడింది. యూదులు తమకు కేటాయించబడిన ప్రాంతాన్ని స్వతంత్రప్రతిపత్తి కలిగిన ఇజ్రాయెల్ దేశంగా ప్రకటించుకోవడంతో – ప్రపంచం నలుమూలల నుండి ఆ ప్రాంతానికి యూదుల వలస ఉధృతమైంది. ఈ పరిణామంతో యూదు మరియు అరబ్ సమూహాల మధ్య విభేదాలు పెరిగి, 1948 వ సం. లో యుద్ధానికి దారి తీసింది. ఆ వివాదం ఇప్పటికీ సమసిపోలేదు. కొంతకాలం ఇప్పటి పాలస్తీనా ప్రాంతం కూడా ఇజ్రాయెల్ ఆక్రమణలో ఉండిపోయింది. తరువాత యాసర్ అరాఫాత్ నేతృత్వం లో ఏర్పడిన పాలస్తీనా విమోచన సమితి (పి యల్ ఒ) ఒకప్పుడు ఆ ప్రాంత ప్రజల రాజకీయ ప్రతినిధిగా నిలిచింది. సుదీర్ఘకాలం నెలకొన్న ఘర్షణల అనంతరం ఇజ్రాయెల్ తో జరిగిన ఓస్లో ఒప్పందాల ఆధారంగా, పరిమితమైన పాలనాధికారాలు కలిగిన పాలస్తీనియన్ అథారిటీ ఏర్పడింది; ఇప్పటికీ అది పూర్తి సార్వభౌమదేశం కాదు.

పాలస్తీనాలో ఒక భాగమైన వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనా అథారిటీ పాలన కొనసాగుతుండగా, గాజా ప్రాంతం మాత్రం రాజకీయంగా విభేదించింది. గాజాపట్టీ (గాజ్ స్ట్రిప్) గా కూడా పిలువబడే ఈ ప్రాంతం, అధిక జనసాంద్రత కలిగిన సన్నని, ఇరుకైన భూభాగం. ఒకవైపు మధ్యధరాసముద్రం మరో ప్రక్క ఇజ్రాయెల్, ఈజిప్ట్ లను సరిహద్దులుగా కలిగి ఉన్న ఈ ప్రాంతం – వనరుల కొరత, అధిక జనసాంద్రత, భద్రతాపరంగా ఇజ్రాయెల్ విధించే నియంత్రణల వలన దాదాపు నిర్బంధిత ప్రాంతంలా మారింది. ఈ నేపథ్యంలో 1980 వ దశకంలో ఒక ప్రతిఘటన సమూహంగా ఆవిర్భవించిన హమాస్, 2006 ఎన్నికల అనంతరం గాజాపై దాదాపుగా పూర్తి నియంత్రణ సాధించింది. సుమారు 20 – 30 వేల యోధులతో, భూగర్భ సొరంగాలు, రాకెట్లు, గెరిల్లా యుద్ధతంత్రంతో ఇజ్రాయెల్‌పై దాడులు కొనసాగిస్తోంది. హమాస్ చర్యలకు ప్రతిగా ఇజ్రాయెల్ గగనతల, భూతల దాడులు చేపడుతోంది.

లెబనాన్ లోని హెజ్బొల్లా (దేవుని దళం) హమాస్ కంటే శక్తివంతమైనది. సాయుధపోరాట సమయంలో పాలస్తీనా విమోచన సమితి దక్షిణ లెబనాన్ నుంచి దాడులు చేయడంతో, 1982 వ సం. లో ఇజ్రాయెల్ ఆ ప్రాంతంపై సైనికచర్య చేపట్టింది. ఆ పరిణామాల నేపథ్యంలో హెజ్బొల్లా ఆవిర్భవించి, దివంగత హసన్ నస్రల్లా నాయకత్వంలో సుమారు 40 వేలకుపైగా యోధులతో సమాంతర సైనికశక్తిగా ఎదిగింది. ఒకవైపు ఇజ్రాయెల్‌తో పోరాటం సాగిస్తూనే, లెబనాన్ రాజకీయ వ్యవస్థలో భాగస్వామ్యం పొందింది. భూగర్భసొరంగాలలో నిక్షిప్తం చేసిన దీర్ఘశ్రేణి క్షిపణులు, శిక్షణ పొందిన బలగాలతో హెజ్బొల్లా ఇజ్రాయెల్ ఉత్తర సరిహద్దుకు నిరంతర సవాలుగా మారింది. ఇరాన్ అండదండలతో హెజ్బొల్లా ఇజ్రాయెల్ పై జరిపే దాడులు, జవాబుగా ఇజ్రాయెల్ తమ భూభాగం పై జరిపే ప్రతిదాడులతో విసిగిపోయిన లెబనాన్ ప్రభుత్వం, 2026 వ సం. లో ఇరాన్ రాయబారిని దేశం విడిచి వెళ్ళవలసిందిగా ఆదేశించింది. హెజ్బొల్లా వంటి గ్రూపులు వ్యతిరేకించడంతో ఆ నిర్ణయం అమలు కాలేదు. ఈ సంఘటన లెబనాన్ ప్రభుత్వ పరిమితులను, దేశవ్యవహారాలలో హెజ్బొల్లా పట్టును తెలియజేస్తుంది. యెమెన్‌లో అంతర్గత సంఘర్షణల మధ్య 1990 వ దశకంలో ఎదిగిన హౌతీలు, తరువాత ఇరాన్ మద్దతుతో పరోక్షయుద్ధంలో భాగమయ్యారు. 2004 వ సం. లో మరణించిన వీరి మొదటి నాయకుడు హుస్సేన్ అల్–హౌతీ పేరు మీద వీరికి ఆ పేరు స్థిరపడింది. వీరు తమను తాము 'అన్సార్ అల్లాహ్', అంటే 'దేవుని సేవకులు' గా పిలుచుకుంటారు. గాజా పరిణామాలకు సంఘీభావం తెలుపుతూ, ఇజ్రాయెల్ పై అడపాదడపా దాడులు చేస్తుంటారు. ఎర్రసముద్రం లోని, సౌదీ అరేబియా చమురు ఎగుమతులకు కీలకమైన బాబ్–ఎల్–మందెబ్ జలసంధిని దిగ్బంధిస్తామంటూ పదే పదే హెచ్చరిస్తుంటారు. "కన్నీటి ద్వారం"గా పిలువబడే ఈ మార్గం ద్వారా అంతర్జాతీయ చమురు రవాణాలో 10% – 14% జరగడంతో, ఇది ప్రపంచ వాణిజ్యానికి కీలకంగా మారింది. ఇక్కడి ఉద్రిక్తతలు ప్రపంచ సరఫరాపై ప్రభావం చూపుతున్నాయి.

ఈ మూడు మాత్రమే కాదు – ఇరాక్ లోని పాపులర్ మొబిలైజేషన్ ఫోర్సెస్, పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్, సిరియా లోని కొన్ని గ్రూపులు కూడా ఇరాన్ వ్యూహంలో అంతర్భాగాలే. ఇక్కడ ఒక ఆసక్తికర వైరుధ్యం ఉంది. ఇరాన్, హెజ్బొల్లా షియా; హౌతీలు యెమెన్ కు పరిమితమైన జైదీ షియా ఉపశాఖకు చెందినవారు. హమాస్ మాత్రం సున్నీ నేపథ్యానికి చెందినది. అయినప్పటికీ, ఇజ్రాయెల్ వ్యతిరేకత అనే భావసారూప్యత వీటిని ఏకం చేసింది. సున్నీ గ్రూపుతో సాన్నిహిత్యాన్ని పెంచుకో గలగటం, షియా ప్రపంచానికి పెద్దదిక్కుగా తనను తాను భావించుకునే ఇరాన్‌కు వ్యూహాత్మక విజయమే. ఇరాన్ ఈ గ్రూపులకు ఆర్థిక సహాయం, శిక్షణ, ఆయుధాలు అందిస్తూ వాటి సామర్థ్యాన్ని పెంచుతోంది. అదే సమయంలో, ఈ గ్రూపులు తమ స్థానిక ప్రభావాన్ని పెంచుకోవడానికి ఇరాన్ మద్దతును వినియోగిస్తున్నాయి. ఈ ప్రాక్సీల సంక్లిష్ట వ్యవస్థను ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్‌కు చెందిన ఖుద్స్ ఫోర్స్ సమన్వయం చేస్తుంది. 'ఖుద్స్' అంటే 'జెరూసలేమ్' – అబ్రహమిక్ మతస్తులైన యూదులు, క్రైస్తవులు, ముస్లిం లకు పవిత్రమైన స్థలం. ఈ విభాగం ఆయుధాలు, నిధులు, మార్గదర్శకత్వం అందించడమే కాకుండా, ఈ గ్రూపులను తన నియంత్రణలో ఉంచే ప్రయత్నం చేస్తుంది. అయితే ఇవి పూర్తిగా నియంత్రిత ప్రాక్సీలు కావు; స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే సందర్భాలూ ఉన్నాయి.

ఇజ్రాయెల్ తనపై అన్ని దిశల నుంచి జరిగే క్షిపణి, డ్రోన్ దాడులను ఎదుర్కోవడానికి ఐరన్ డోమ్, డేవిడ్ స్లింగ్, యారో వ్యవస్థ వంటి బహుళస్థాయి రక్షణ కవచాలను అభివృద్ధి చేసింది. ఇవి ప్రపంచంలో అత్యుత్తమ రక్షణ వ్యవస్థలుగా పేరుగాంచాయి. అయినప్పటికీ, అంతకంతకూ తీవ్రమవుతున్న బహుముఖ దాడులు ఈ వ్యవస్థలపై ఒత్తిడిని పెంచుతున్నాయి.

ప్రాక్సీ యుద్ధం ఇరాన్‌కే పరిమితం కాదు. ఇరాక్, సిరియా, ఆఫ్ఘనిస్థాన్ లలో అమెరికా; వాగ్నర్, చెచెన్ గ్రూపుల ద్వారా రష్యా; కొన్ని సందర్భాలలో టర్కీ వంటి దేశాలు కూడా పరోక్ష యుద్ధతంత్రాలను వినియోగించాయి. పాకిస్థాన్ లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్ వంటి గ్రూపులను ప్రోత్సహించడం తెలిసిందే. భారత్ సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్ వంటి చర్యలతో దీటుగా ప్రతిస్పందించి పాక్ మరియు ఆక్రమిత పాక్ లోని అనేక ఉగ్రవాదస్థావరాలను నేలమట్టం చేసింది. పాకిస్థాన్ లోని బలూచీలను భారత్ ప్రోత్సహిస్తోందనే నిరాధారమైన ఆరోపణలను భారత్ ఖండిస్తూ ఉంటుంది. అయితే, ఈ దేశాలు తమ ప్రత్యర్థి భూభాగం లోపల ఉన్న శక్తులను వినియోగిస్తే, ఇరాన్ మాత్రం శత్రుదేశం చుట్టూ గ్రూపులను మోహరించడం ద్వారా భిన్న వ్యూహాన్ని అనుసరిస్తోంది.

ఈ విధానంలో ప్రమాదాలూ ఉన్నాయి. తాలిబాన్ ఉదంతంలో జరిగినట్లుగా, కొంత స్థిరత్వం సాధించిన తరువాత ఈ గ్రూపులు తమను పెంచి పోషించే దేశం నియంత్రణలో ఉండకపోవచ్చు లేదా వాటికే ప్రమాదకారిగా మారవచ్చు. చెచెన్ యోధులు, హైదరాబాద్ రాజాకార్ల వంటి ఉదాహరణలు ఈ ప్రమాదాన్ని గుర్తుచేస్తాయి.

మానవీయ కోణంలో చూస్తే – ఈ ఘర్షణల వలన జరిగిన ప్రాణనష్టం వెలకట్టలేనిది. అధికారిక అంచనాల ప్రకారం గాజాలో దాదాపు 70 వేలకు పైగా, లెబనాన్‌లో 2000 మందికి పైగా మృత్యువాత పడ్డారు. ఈ సంఖ్యలు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నాయి. లక్షలాది మంది క్షతగాత్రులై, మరెన్నో లక్షలమంది నిరాశ్రయులై శరణార్థి శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. ఆసుపత్రులు, సహాయకేంద్రాలు, స్వచ్ఛందసేవకులపై జరిగిన దాడులు – పరిస్థితి తీవ్రతను, వైరిపక్షాల కాఠిన్యాన్ని, అమానవీయ వైఖరిని, అంతర్జాతీయ సమాజం నిష్క్రియాపరత్వాన్ని, నిర్లిప్తతను తెలియజేస్తున్నాయి. పేదరికం, నిరుద్యోగం, అస్థిరత, అభద్రతాభావం – ఇవన్నీ మరింత మందిని హింసాత్మక ధోరణుల వైపు మళ్లిస్తూ, విషవలయాన్ని సృష్టిస్తున్నాయి.

సుదీర్ఘకాలం సాగే ఈ యుద్ధాలకు స్పష్టమైన ముగింపు ఉండదు. పరోక్షయుద్ధాలకు సంబంధిత దేశాల ప్రమేయాన్ని నేరుగా ఆపాదించడం సంక్లిష్టమైన ప్రక్రియ కావడంతో, అంతర్జాతీయ చట్టాలు కూడా వీటిని నిరోధించ లేకపోతున్నాయి. కొన్ని దేశాలు ఇరానియన్ రెవల్యూషనరీ గార్డ్స్‌ను ఉగ్రసంస్థగా గుర్తించినప్పటికీ, హెజ్బొల్లా వంటి సంస్థలను నిషేధించే విషయంలో ప్రపంచవ్యాప్తంగా ఏకాభిప్రాయం లేదు. ముఖ్యంగా – ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో శాశ్వత సభ్యులైన రష్యా, చైనా దేశాలు ఇరాన్ అనుకూల ధోరణితో ఈ ప్రస్తావన పట్ల వీటో అధికారాన్ని వినియోగించడం వలన, హెజ్బొల్లా పై అంతర్జాతీయ ఆంక్షలు విధించబడలేదు. ఎంతో సంక్లిష్టత, అస్పష్టతతో కూడుకున్న ఈ నిగూఢ యుద్ధతంత్రం ప్రపంచ సుస్థిరతకు సవాలుగా మారింది.

మధ్యప్రాచ్యం లోని ఉద్రిక్తతలు మనపై కూడా ప్రభావం చూపుతాయి. చమురు సరఫరాలో అంతరాయం సుదీర్ఘకాలం కొనసాగితే ద్రవ్యోల్బణం పెరిగిపోతుంది. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో దీని ప్రభావం స్పష్టంగా కనబడుతుంది. ఈ సంవత్సరం మార్చి నెలలో కొన్ని రోజులు మనం ఎదుర్కొన్న వంటగ్యాస్ కొరత ఈ విధంగా ఏర్పడిందే! అయితే రష్యా, ఇరాన్ ల నుండి చమురు దిగుమతులు తాత్కాలికంగా పునరుద్ధరించబడటం, కేంద్రప్రభుత్వం ముందుచూపుతో వేగంగా ప్రత్యామ్నాయాలు ఏర్పాట్లు చేయడంతో మన నిత్యజీవితంపై యుద్ధప్రభావం అంతగా పడలేదు.

ఒకప్పుడు ఇరాన్‌ను పాశ్చాత్యదేశాలు 'యాక్సిస్ ఆఫ్ ఈవిల్' – అనగా 'దుష్టశక్తుల సమూహం' లో చేర్చగా; ఇప్పుడు అది తన మిత్రబృందాన్ని 'యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్' – అంటే 'దుష్టదేశాలను దీటుగా ఎదుర్కొనే శక్తుల సమూహం' గా పిలుచుకుంటూ, వారికి నైతిక స్థైర్యాన్నిస్తోంది. అయితే, 2024 – 25 సం. లలో ఇజ్రాయెల్ దాడుల వల్ల హమాస్ బలహీనపడడం, గాజా ప్రాంతం దాదాపుగా ధ్వంసం కావడం, దెబ్బతిన్న హెజ్బొల్లా నాయకత్వం దక్షిణ లెబనాన్ నుంచి వెనక్కి తగ్గడం, ఇజ్రాయెల్ తన దాడులను లెబనాన్ లోని లిటానీ నది వరకు విస్తరించడం, ఒకప్పుడు ఈ ప్రాక్సీల్లో భాగమైన సిరియాలో బషర్ అల్ అస్సాద్ పాలన పతనం కావడం వంటి కారణాలతో 'యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్' గణనీయంగా బలహీనపడింది.

ప్రస్తుతం ఇరాన్ – ఇజ్రాయెల్ ల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఎవరు సరైనవారు అన్న ప్రశ్నకు స్పష్టమైన సమాధానం లేదు. తన చుట్టూ ఉన్న ప్రాక్సీ గ్రూపులూ, అనుమానాస్పద అణుకార్యక్రమం చేపడుతున్న ఇరాన్ తన మనుగడకే ప్రమాదమని ఇజ్రాయెల్ వాదిస్తుంది. యూదుమతానికి చెందిన, అణ్వస్త్రదేశమైన ఇజ్రాయెల్ తనకే గాక, ముస్లిం దేశాలన్నింటి భద్రతకు ముప్పు అని ఇరాన్ ఆందోళన. ఈ అభద్రతాభావాన్ని సాకుగా చూపి, ఇరుదేశాలు సామ్రాజ్యవాద పోకడలకు పోతున్నాయని కొన్ని తటస్థదేశాలకు చెందిన విశ్లేషకుల అభిప్రాయం. మధ్యప్రాచ్యం లోని ముస్లిం దేశాలు ఈ అభిప్రాయంతో దాదాపుగా ఏకీభవిస్తాయి. అందరి ఆందోళనలలో, అభిప్రాయాలలో ఎంతో కొంత వాస్తవం ఉంది. అపోహలు, నిరాధారమైన ఆరోపణలు, కవ్వింపు ధోరణులు కూడా ఉన్నాయి.

ఇజ్రాయెల్––ఇరాన్ వైరం ఎప్పటివరకు కొనసాగుతుంది? ఈ ప్రాక్సీ వ్యవస్థ ఎంతకాలం మనుగడ సాగిస్తుంది? ఈ సాయుధసమూహాలు ఎప్పటికైనా సాధారణ జనజీవనంలో ఇమడగలవా? ప్రస్తుతానికైతే ఇవన్నీ సమాధానం లేని ప్రశ్నలే. మారుతున్న అంతర్జాతీయ సమీకరణాలే వాటికి జవాబు చెప్పగలవు. ఇస్లామాబాద్ వేదికగా జరిగిన, మరలా జరుగుతాయని కొందరు భావిస్తున్న ఇరాన్–అమెరికా ద్వైపాక్షిక శాంతిచర్చల్లో – లెబనాన్ పై ఇజ్రాయెల్ కాల్పుల విరమణ, ప్రాక్సీ గ్రూపులకు ఇరాన్ ప్రాపకం నిలిపివేత వంటి పలు వివాదాస్పద చర్చించబడతాయి అనే చెదురుమదురు వార్తలు రావడంతో – ఈ పరోక్షయుద్ధానికి తెరపడుతుందని; తద్వారా పశ్చిమాసియా లోనే కాక ప్రపంచమంతటా శాంతి, సుస్థిరతలు నెలకొని మూడవ ప్రపంచయుద్ధం ముప్పు తప్పుతుందని ప్రపంచదేశాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. ప్రత్యర్థి పట్ల అత్యంత అపనమ్మకం, ఇరుపక్షాల ఆకాంక్షల్లో విపరీతమైన అంతరం ఉండటం వంటి కారణాల వల్ల చర్చల పురోగతి పట్ల పెదవి విరుస్తున్నవారి సంఖ్య కూడా తక్కువేం లేదు.

కృష్ణబాలాజీ పల్లపోతు
ఎస్బిఐ బ్యాంక్ విశ్రాంత
ఉన్నతాధికారి



## రాహుల్ విదేశీ పర్యటనలపై కిరణ్ రిజిజు అభ్యంతరం

### పార్లమెంట్‌కు సమాచారం ఇవ్వండ లేదన్న కేంద్రమంత్రి

న్యూఢిల్లీ,మే15: లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శుక్రవారనాడు ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంటరీ నిబంధనలను రాహుల్ పాటించాలని, నిబంధనల ప్రకారం విదేశీ పర్యటనలకు ముందు లోక్‌సభ లేదా రాజ్యసభ సెక్రటేరియట్‌కు ఆ వివరాలు తెలియజేయాల్సి ఉంటుందని శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. రాహుల్ విదేశీ పర్యటనలు చేసే హక్కును తాము నిరోధించడం లేదని, అయితే సమాచారం మాత్రం ఇవ్వాలని కోరుతున్నామని కిరణ్ రిజిజు చెప్పారు. 'ప్రతి ఎంపీ విదేశీ పర్యటనలకు వెళ్లొచ్చు. కానీ మూడు వారాల ముందు సమాచారం ఇవ్వాలి. రాహుల్ గాంధీని ఆహ్వానించే ఏజెన్సీలు, సంస్థలు ఆ ఖర్చులు పెట్టుకోవచ్చు. అయితే అది విదేశీ కంట్రిబ్యూషన్ (నియంత్రణ) చట్టం కిందకు వస్తుంది. అందువల్ల ఆ సమాచారాన్ని హోం శాఖకు షేర్ చేయాల్సి ఉంటుంది' అని అన్నారు. రాహుల్ గాంధీ 2004లో తొలిసారి ఎంపీ అయినప్పటి నుంచి 54 సార్లు విదేశీ పర్యటనలు చేసినట్టు రిజిజు చెప్పారు. '54 పర్యటనలకే అది పరిమితం కాదు. ఎన్నిరోజులు ఆయన విదేశాల్లో ఉన్నారు, ఖర్చుల సంగతేమిటి? ఇవన్నీ లెక్కల్లోకి వస్తాయి. ఆ దృష్ట్యా రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నిబంధనలు పాటించి తగిన సమాచారాన్ని అధికారులకు ఇవ్వాలి. మూడు వారాలకు ముందే ప్రతిపాదిత పర్యటనను లోక్‌సభ స్పీకర్‌కు చెప్పాలి. విదేశీ అతిథ్యాన్ని ఆయన అంగీకరించి ఉంటే ఆ విషయాన్ని ఎఫ్‌సీఆర్‌ఏ కింద హోం శాఖకు తెలియజేయాల్సి ఉటుంది' అని వివరించారు. చట్టం అనేది అందరికీ సమానమేనని, కేవలం లోక్‌సభ విపక్షనేతను ఉద్దేశించి తాను ఈ విజ్ఞప్తి చేయడం లేదని చెప్పారు. దేశంలో అమల్లో ఉన్న చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని

## ఆత్మహత్యలు కావు..వ్యవస్థలు చేసిన హత్యలు

### నీట్ విద్యార్థుల ఆత్మహత్యపై రాహుల్ ఆందోళన

### ప్రభుత్వం ఎప్పుడు కళ్లు తెరుస్తుందని ప్రశ్న

న్యూఢిల్లీ,మే15 : నీట్ పరీక్షల రద్దుతో ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులవి వ్యవస్థలు చేసిన హత్యలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నీట్ పరీక్షలకు సంబంధించిన ఆత్మహత్య ఘటనలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల కుంభకోణాలు, అవినీతి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతోందని ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా రాహుల్ గాంధీ పోస్టు పెట్టారు. లఖింపూర్ ఖేరీకి చెందిన 22 ఏళ్ల హృతిక్ మిశ్రా చివరిసారిగా 'నేను ఇకపై పోటీ పరీక్షలు రాయను' అని చెప్పిన మాటలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. మూడోసారి నీట్ పరీక్ష రాస్తున్న హృతిక్, పరీక్ష రద్దు కావడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. అలాగే ఉనీజీలో కూడా నీట్ పరీక్ష రాసిన మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తుచేశారు. ఈ ఘటనలు కేవలం ఆత్మహత్యలు కావని, అవినీతి వ్యవస్థ చేసిన హత్యలని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పరీక్ష చేతిలో విద్యార్థులు ఓడిపోలేదు.. అవినీతి వ్యవస్థ చేతిలో బలయ్యారని అన్నారు. 2015 నుంచి 2026 వరకు దేశవ్యాప్తంగా 148 పరీక్షల కుంభకోణాలు వెలుగుచూశాయని ఆయన ఆరోపించారు. వాటిలో 87 పరీక్షలు రద్దయ్యాయని, దాదాపు 9 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభావితమైందని పేర్కొన్నారు. ఈ 148 కుంభకోణాల్లో కేవలం ఒక్కరికే శిక్ష పడిందని, సీబీఐ 17 కేసులు, ఈడీ 11 కేసులు నమోదు చేసినప్పటికీ ఎవరూ బాధ్యత వహించలేదని విమర్శించారు. ప్రత్యేకంగా నీట్, ఏఐపీఎంటీ మరియు ఇతర వైద్య ప్రవేశ పరీక్షల్లోనే 15 కుంభకోణాలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యవహారాల్లో బాధ్యులైన అధికారులు, మంత్రులు రాజీనామా చేయకపోవడం అత్యంత సిగ్గుచేటని అన్నారు. కొందరిని తొలగించినట్లు చూపించి, తిరిగి ఉన్నత పదవుల్లో నియమిస్తున్నారని ఆరోపించారు.

## ఖమ్మం కార్పొరేషన్ పై పర్యవేక్షణ కరవు

### శానిటేషన్ గాలికి వదిలేసారు

### అమాత్యులు దృష్టి సారించి వెంటనే చర్యలు చేపట్టాలి: షేక్ బాజీ బాబా

### ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ జిల్లా అధ్యక్షుడు





**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** ఖమ్మం కార్పొరేషన్ పై పర్యవేక్షణ కోరవడిందని శానిటేషన్ వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసారని పట్టించుకునే నాధుడే లేరని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అన్ని డివిజన్ లలో పారిశుధ్యం పడక వేసిందని కార్పొరేషన్ లో ఉన్న వాహనాలు కూడా మరమ్మత్తుల్లో ఉన్నాయని దీని ద్వారా ఖమ్మం పట్టణంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎక్కడికక్కడ పారిశుద్ధ లోపం స్పష్టంగా కనబడుతుందని ఆయన అన్నారు. కార్మికుల శ్రమలు తగ్గించేందుకు పట్టణంలోని రోడ్లు శుభ్రంగా ఉంచే దిశగా లక్షలాది రూపాయలు పోసి కార్పొరేషన్ అధికారులు ఆధునిక నైపుణ్యం కలిగిన స్వీపింగ్ వాహనాలను కొనుగోలు చేసినప్పటికీ నిర్లక్ష్యంతో ఎక్కడికక్కడ వదిలేయడంతో అవి రోడ్లమీద అలాగే దర్శనమిస్తున్నాయి. కనీసం వాటిని మరమత్తులు చేయించి నడిపించాల్సిన అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరించడం వల్ల బైపాస్ రోడ్ లో స్వీపింగ్ వాహనము అలాగే ఉంది. కావున మంత్రి తుమ్మల కమిషనర్ ప్రత్యేకమైన చర్యలు తీసుకొని ఒక ప్రత్యేక సమావేశాన్ని అధికారులతో ఏర్పాటు చేసి వెంటనే డివిజన్ లలో పారిశుధ్య లోపాలను సరి చేసి కార్పొరేషన్ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన అన్నారు.

## కేరళకు ముందస్తుగానే నైరుతి రాక

### 26న కేరళ తీరాన్ని తాకుతాయన్న ఐఎండి



న్యూఢిల్లీ,మే15: ఈయేడు రుతుపవనాలు కాస్తా ముందుగానే రానున్నాయి. ఈ మేరకుదేశ ప్రజలకు వాతావరణ విభాగంచల్లని కబురు వినిపించింది. దేశ వ్యవసాయ ఆధారిత ఆర్థికవ్యవస్థకు జీవనాడి అయిన నైరుతి రుతుపవనాలు మే 26న కేరళను తాకనున్నాయి. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు పలకరిస్తుంటాయి. కానీ ఈసారి ఐదు రోజుల ముందే కేరళను తాకే అవకాశం ఉన్నట్లు ఐఎండీ శుక్రవారం వెల్లడించింది. భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ఈసారి ఎల్‌నినో భయాలు ఉన్నాయి. తూర్పు, మధ్య పసిఫిక్ మహా సముద్రం ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పుల నేపథ్యంలో ఎల్‌నినో ప్రారంభమైందని ఇప్పటికే ఇన్‌కాయిస్ ప్రకటించింది. ఈ ఏడాది ఏప్రిల్ వరకు తటస్థ పరిస్థితులు ఉండగా తాజాగా ఎల్‌నినోగా మారిందని వెల్లడించింది. ప్రస్తుత మే నుంచి 2027 జనవరి వరకు ఈ పరిస్థితులు కొనసాగుతాయని తెలిపింది. రుతుపవనాలు మొదటి దశలో అంటే జూన్ నుంచి జులై ప్రారంభంలో స్థిరమైన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ సంస్థలు అంచనా వేశాయి. అయితే ఆగస్టు, సెప్టెంబర్‌లలో ఎల్‌నినో బలపడి, దేశవ్యాప్తంగా వర్షపాతంపై ప్రభావం చూపొచ్చని పేర్కొన్నాయి.

## అపర భగీరధుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఘన సత్కారం

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేసిన రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని ఖమ్మం పౌరసమితి అధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం ఖమ్మం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ ప్రజా జీవితంలో ప్రవేశించి 44 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ పులిపాటి ప్రసాద్ తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిని ధ్యేయంగా పెట్టుకుని ప్రజాసేవలో నిరంతరం ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. పలు ముఖ్యమంత్రుల ప్రభుత్వాల్లో మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ అనేక అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు ఆసుపత్రుల నిర్మాణం ద్వారా విద్యా మరియు వైద్య రంగాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని గ్రామీణ ప్రాంతాల్లో ప్రాజెక్టులు లిఫ్ట్ ఇరిగేషన్లు కాలువల నిర్మాణం ద్వారా రైతులకు అండగా నిలిచారని అన్నారు. అలాగే గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో మంచినీటి సౌకర్యం



కల్పించి ప్రజల అవసరాలను తీర్చారని పేదలకు ఇళ్ల స్థలాలు పక్కా గృహాలు నిర్మించి వారికి గూడు కల్పించారని వివరించారు. రోడ్లు రహదారులు ప్రభుత్వ భవనాల నిర్మాణంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి పునాది వేశారని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చరిత్రలో తుమ్మల కి ప్రత్యేక స్థానం ఉంటుందని కొనియాడారు. ఆయనను మచ్చలేని నాయకుడు అపర భగీరధుడుగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పౌరసమితి నాయకులు పట్నాయక్ వెంకటేశ్వరరావు మాధవరావు శ్రీనివాస్ రావు, సతీష్ ఖాజా వెంకటేశ్వరరావు అనిల్ తదితరులు పాల్గొన్నారు. చివరగా తుమ్మల నాగేశ్వరరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

## నేడు జాతీయ డెంగ్యూ దినోత్సవం: బొడ్డు బాబురావు

(ఉత్తమ సామాజిక సేవా జాతీయ అవార్డు గ్రహీత)



**ఖమ్మం(ప్రభాత సూర్యా ప్రతినిధి):** డెంగీ జ్వరం నూటికి 99 శాతం మందికి పెద్దగా ఇబ్బంది పెట్టకుండానే తగ్గిపోతుంది. కొందరికిది వచ్చినట్టయినా తెలియదు. ఒక్క శాతం మందిలోనే తీవ్రంగా పరిణమిస్తుంది. ప్లేట్లెట్లు తగ్గటం రక్తం చిక్కపడటం రక్తస్రావం వంటి చిక్కులకు దారితీస్తుంది. సకాలంలో సరైన చికిత్స తీసుకుంటే వీటిని కూడా చాలావరకు నివారించుకోవచ్చు. దోమలు కుట్టకుండా చూసుకుంటే అసలు డెంగీ బారినపడకుండానే కాపాడుకోవచ్చు. కాబట్టి దీనిపై అవగాహన పెంచుకొని మసలు కోవటం మంచిది.

**దోమకాటుతో ప్రమాదం**

డెంగీకి కారణమయ్యే ఫ్లేవీ వైరస్లు ఆడ ఈడిస్ ఈజిప్ట్ దోమ కుట్టటం ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తాయి. ఈ వైరస్లలో 4 రకాలున్నాయి. ఒక రకం వైరస్తో ఒకసారే డెంగీ వస్తుంది. అయితే ఇతర రకాల వైరస్లతో రావొచ్చు. అంటే ఒకరికి జీవితంలో గరిష్ఠంగా నాలుగు సార్లు డెంగీ వచ్చే అవకాశముంటుందని అనుకోవచ్చు. రెండోసారి మూడోసారి మరో రకం వైరస్తో జ్వరం వస్తే మాత్రం చాలా తీవ్రంగా ఉంటుంది.

**డెంగీ లక్షణాలు**

దోమ కుట్టాక 3-14 రోజుల్లో ఎప్పుడైనా డెంగీ ఇన్ఫెక్షన్ రావొచ్చు. తొలి, విషమ దశలను బట్టి లక్షణాలు కనిపిస్తాయి. హఠాత్తుగా తీవ్ర జ్వర, భరించలేనంత తలనొప్పి కళ్ల వెనకాల నుంచి నొప్పి కళ్లు ఎర్రబడొచ్చు ఉబ్బొచ్చు వాంతి వికారం ఒళ్లు కీళ్ల నొప్పులు ఆకలి మందగించటం చర్మం మీద ఎర్రటి దద్దు దురద కూడా ఉండొచ్చు. దద్దు సాధారణంగా ఛాతీ మీద మొదలై చేతులు కాళ్లు ముఖానికి వ్యాపిస్తుంది. పొట్ట ఉబ్బటం పొట్టలో నొప్పి, ఆయాసం రక్తపోటు పడిపోవటం అపస్మారం వాంతులు కాళ్లు చేతులు చల్లబడటం అస్థిమితం చికాకు మగత చిగుళ్ల వంటి భాగాల నుంచి రక్తం రావటం చర్మం మీద ఎర్రటి చుక్కల్లాంటి మచ్చలు.

**ప్లేట్లెట్లు ఎప్పుడు ఎక్కించాలి?**

డెంగీ జ్వరంలో అందరికీ ప్లేట్లెట్లు ఎక్కించాల్సిన అవసరం లేదు. ప్లేట్లెట్ల సంఖ్య లక్ష కన్నా తగ్గినప్పుడు డాక్టర్ల పర్యవేక్షణలో ఉండాలి. ప్లేట్లెట్లు 50వేల కన్నా పడిపోతే ఆసుపత్రిలో చేర్చాలి. వీరిని నిశితంగా పరిశీలిస్తుండాలి. ఒకవేళ ప్లేట్లెట్లు 20 వేల కన్నా తగ్గి, రక్తస్రావ లక్షణాలు కనిపిస్తుంటే బయటి నుంచి ప్లేట్లెట్లు ఎక్కించాల్సి వస్తుంది. అదే 10 వేలకు పడిపోతే.. రక్తస్రావం ఉన్నా లేకున్నా ప్లేట్లెట్లు ఎక్కించాలి.

**దోమ కుట్టగానే వచ్చేస్తుందా?**

కుట్టిన దోమలో డెంగీ కారక వైరస్ ఉంటేనే ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. దోమలో వైరస్ ఉన్నా కూడా అందరికీ జ్వరం రాకపోవచ్చు. కొందరికి తెలియకుండానే ఎప్పుడో అప్పుడు డెంగీ ఇన్ఫెక్షన్ వచ్చి ఉండొచ్చు. దీంతో వైరస్ ను ఎదుర్కొనే యాంటీబాడీలు అప్పటికే శరీరంలో ఉండొచ్చు. అందువల్ల ఇన్ఫెక్షన్ తలెత్తకపోవచ్చు. డెంగీ వైరస్ శరీరంలోకి ప్రవేశించినప్పటికీ 10% మందిలోనే లక్షణాలు కనిపిస్తాయి. చాలాసార్లు ఒకట్రెండు లక్షణాలకే పరిమితం కావొచ్చు. కొందరికే తీవ్ర తలనొప్పి, ఒళు నొప్పుల వంటివి తలెత్తుతాయి.

**నిర్ధరణ ఎలా?**

జ్వరం మొదలైన 1-5 రోజుల్లో ఎన్ఎస్1 యాంటీజెన్ పరీక్ష పాజిటివ్గా తేలితే డెంగీ ఉందని అర్థం. జ్వరం మొదలైన 5 రోజుల తర్వాత అయితే ఐజీఎం యాంటీబాడీ పరీక్ష చేయాలి. ఇది పాజిటివ్గా ఉంటే డెంగీ ఉన్నట్టే. ర్యాపిడ్ పరీక్షల్లో డెంగీ ఉన్నట్టు తేలినా ప్రామాణిక పరీక్షలతో నిర్ధరించుకోవటం మంచిది. గతంలో డెంగీ వచ్చిందేమో తెలుసుకోవటానికి ఐజీజీ యాంటీబాడీ పరీక్ష ఉపయోగపడుతుంది. రెండో సారో, మూడో సారో డెంగీ వస్తే మరింత జాగ్రత్తగా ఉండటానికిది ఉపయోగపడుతుంది.

**చికిత్స ఏంటి?**

మామూలు డెంగీ జ్వరం పారాసిటమాల్ మాత్రలతోనే తగ్గుతుంది. వాంతులు లేకపోతే ఓఆర్ఎస్ ద్రావణం తాగించాలి. వాంతులవుతుంటే వాటిని తగ్గించే మందులూ అవసరం. అయినా వాంతులు తగ్గకపోతే.. ముఖ్యంగా పిల్లలను ఆసుపత్రిలో చేర్పించాలి. ప్లేట్లెట్లు బాగా తగ్గటం, రక్తం చిక్కబడటం వంటి హెచ్చరిక సంకేతాలు కనిపిస్తున్నా ఆసుపత్రిలో చేర్చాలి. వీరికి తరచూ రక్తం చిక్కదనాన్ని తెలిపే హెమటోక్రిట్/ప్యాక్ట్ సెల్ వాల్యూమ్, ప్లేట్లెట్ల సంఖ్య తెలుసుకోవటానికి రక్తపరీక్షల వంటివి చేయాల్సి ఉంటుంది. నోటి ద్వారా ద్రవాలు తీసుకోలేని స్థితిలో ఉన్నా, రక్తంలో హిమోగ్లోబిన్ శాతం ఎక్కువున్నా, రక్తపోటు బాగా పడిపోయినా సెలైన్ ఎక్కించాల్సి వస్తుంది.

-డెంగీలో జ్వరం తగ్గుతున్నప్పుడే రక్తపోటు, ప్లేట్లెట్లు పడిపోతుంటాయి. కాబట్టి జ్వరం తగ్గిందని అలసత్వం ప్రదర్శించరాదు. ఈ సమయంలోనే మరింత అప్రమత్తత అవసరం. రక్తం చిక్కబడటం, హిమోగ్లోబిన్ 20% కన్నా పెరగటం, ప్లేట్లెట్లు తగ్గటం, అస్థిమితం, విడవకుండా వాంతులు, కాలేయ సామర్థ్య పరీక్షల్లో తేడాలు, ఫిట్స్, గుండె చాలా వేగం పెరగటం వంటివి చాలా ప్రమాదకరం.

**ఏం చేయాలి? ఏం చేయకూడదు?**

- పారాసిటమాల్ మాత్రలు వేసుకోవచ్చు గానీ నొప్పి మందులు (ఐబూప్రొఫెన్, అనాల్జిన్, డైక్లోఫెనాక్, ఆస్ప్రిన్ వంటివి) వేసుకోవద్దు.
- కండరానికి ఇంజెక్షన్లు తీసుకోవద్దు.
- యాంటీబయాటిక్, యాంటీవైరల్ మందులు వేసుకోవద్దు.
- అనవసరంగా రక్తం, ప్లేట్లెట్లు, సెలైన్ ఎక్కించుకోవద్దు.
- జ్వరం తగ్గాక ఇంకాస్త జాగ్రత్తగా ఉండాలి
- అనవసరంగా, అతిగా పండ్లు, పండ్ల రసాలు తీసుకుంటే రక్తంలో పొటాషియం స్థాయులు పెరిగి రక్తపోటు తగ్గొచ్చు.
- బొప్పాయి ఆకు, పండ్ల రసాలతో డెంగీ, డెంగీ మరణాలు తగ్గుతాయని కచ్చితంగా చెప్పలేం. వీటి మీదే ఆధారపడి చికిత్స తీసుకోవటం మానరాదు.
- జ్వరం ఉన్నప్పుడు వాంతులు లేకుండా, తినగలిగే స్థితిలో ఉంటే ఆహారం తినొచ్చు.
- జ్వరం తగ్గాక ఎలాంటి పథ్యాలు అవసరం లేదు.

**ఎప్పుడు కోలుకున్నట్టు?**

జ్వరం పూర్తిగా తగ్గిపోయి.. నాడీ వేగం, రక్తపోటు, శ్వాస తీసుకోవటం మామూలు స్థాయికి వచ్చినప్పుడు డెంగీ నయమైనట్టు. వాంతులు, కడుపునొప్పి లేకపోవటం.. ఆకలి పెరగటం, మూత్రం సాఫీగా రావటం, హిమోగ్లోబిన్ స్థాయులు స్థిరంగా ఉండటం వంటివన్నీ జ్వరం తగ్గిందనటానికి సూచికలే.

**నివారణ ముఖ్యం..**

- ఈడిస్ ఈజిప్ట్ దోమ పగటిపూటే కుడుతుంది. తిరిగి బల్లల కింద, కప్బోర్డుల్లో, దుస్తుల మధ్యలోకి వెళ్లి దాక్కుంటుంది. కాబట్టి ఇంట్లోకి దోమలు రాకుండా, పెరగకుండా చూసుకోవాలి. దోమలు కుట్టకుండా చూసుకుంటే డెంగీని పూర్తిగా నివారించుకోవచ్చు.
- ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. పాత టైర్లు, కొబ్బరి చిప్పల వంటివి పోగేయకూడదు.
- తలుపులకు, కిటికీలకు దోమతెరలు బిగించుకోవాలి.
- బయటకు వెళ్లినప్పుడు పొడుగు చేతుల చొక్కాలు, ప్యాంట్లు ధరించాలి. దోమలు కుట్టకుండా కాళ్లూ చేతులకు దోమల క్రీములు రాసుకోవాలి.
- డెంగీ బారినపడ్డవారు దోమతెరలోనే ఉండేలా చూసుకోవాలి. దీంతో ఇంట్లో ఇతరులకు వైరస్ వ్యాపించకుండా చూసుకోవచ్చు.

## బండి భగీరథ ఫోక్సో కేసు

### సోషల్ మీడియాలో బాధిత బాలిక వివరాల ప్రచారం

### గోప్యతకు భంగం కలిగించడంపై పోలీసుల కేసులు

హైదరాబాద్,మే15: బండి భగీరథ్ పోక్సో కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో బాధిత బాలిక, ఆమె తల్లిదండ్రుల ఫోటోలు, వీడియోలు వైరల్ చేసిన సోషల్ మీడియా నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లోని కొన్ని ఛానళ్లు బాధిత కుటుంబం వివరాలు బహిర్గతమయ్యేలా ఫోటోలు, వీడియోలు ప్రసారం చేశాయి. ఇవి వైరల్‌గా మారడంతో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాలిక, ఆమె కుటుంబ వివరాలు బయటపెట్టిన వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే పలు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ అకౌంట్లను గుర్తించి సంబంధిత యూఆర్‌ఎల్‌లను ఉన్నతాధికారులకు పంపించారు. ఖాతాలను నిర్వహిస్తున్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకునేందుకు రంగంలోకి దిగారు. బాధితురాలి గోప్యతకు భంగం కలిగిస్తే శిక్ష తప్పదంటూ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. సోషల్ మీడియాలో ఇలాంటి పోస్టులను షేర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రజలకు చేరువగా ప్రత్యేక పీజీఆర్‌ఎస్

**ఒక నెల-ఒక గ్రామం-నాలుగు సందర్శనలు కార్యక్రమం**

**ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రణాళిక**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ,మే15 : ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు వారి సమస్యలను తెలుసుకొని, వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం మైలవరం నియోజకవర్గం, జి.కొండూరు మండలం, కుంటముక్కల గ్రామంలో ప్రత్యేక పీజీఆర్‌ఎస్ కార్యక్రమంతో పాటు ఒక నెల-ఒక గ్రామం-నాలుగు సందర్శనలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించి, నిర్దిష్ట గడువులో పరిష్కరించేందుకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రెవెన్యూకు సంబంధించి మొత్తం 61 అర్జీలు వచ్చాయి. అదేవిధంగా పంచాయతీరాజ్‌కు 9, వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయ శాఖలకు మూడు చొప్పున, మత్స్య శాఖకు రెండు అర్జీలు వచ్చాయి. డీఆర్‌డీఏ, పౌర సరఫరాలు, కార్మిక, పోలీసు, గ్రామీణ నీటి సరఫరా శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి. మొత్తం 83 అర్జీలు రాగా.. ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించి సమస్యలకు సత్వర, నాణ్యమైన పరిష్కారాలను చూపాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను స్థానికంగానే అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం ఇలాంటి కార్యక్రమాల ద్వారా కలుగుతుందని, భూ సమస్యలు, పింఛన్లు, రేషన్, తాగునీరు, విద్యుత్, గృహాలు, ఉపాధి, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సమన్వయ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ అత్యాచార కేసు

### నిర్లక్ష్యం వహించిన ముగ్గురు పోలీస్ అధికారుల సస్పెన్షన్

కోల్‌కతా,మే15: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిన ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో విద్యార్థిని అత్యాచారం, హత్య కేసులో విధినిర్వహణల్లో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు అధికారులపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి వేటు వేశారు. ఆ ముగ్గురినీ సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. వీరిలో అప్పటి కోల్‌కతా పోలీస్ కమిషనర్ వినీత్ గోయెల్, అభిషేక్ గుప్తా, మనోజ్ ముఖోపాధ్యాయ్ ఉన్నారు. కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పటల్‌లోని 31 ఏళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్ 2024 ఆగస్టులో అత్యాచారం, హత్యకు గురైంది. ఈ ఘటన సంచలనమైంది. వైద్యులు, విద్యార్థులు, పౌర సమాజం నిరసనలకు దిగారు. ఈ ఘటనలో నిందితులను శిక్షించి న్యాయం చేయాలని, పనిప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ఆసుపత్రి అధికారులు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యత వహించాలని డిమాండ్లు వెల్లువెత్తాయి. సాక్ష్యాలను తారుమారు చేయడం, పోలీసు చర్యలో జరుగుతున్న జ్యాపం, సంస్థాగతమైన నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాలతో ఈ కేసును సీబీఐ చేపట్టింది. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో ఈ ఘటనను బీజేపీ ప్రధానంగా ప్రస్తావించింది. ఆర్జీ కర్ బాధితురాలికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చింది. బాధితురాలి తల్లికి రత్న దేబ్‌నాథ్‌కు పానిహతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టిక్కెట్ కూడా ఇచ్చింది.

## పరువు నష్టం కలిగించేలా వార్తల ప్రసారం

### సిటీసివిల్ కోర్టును ఆశ్రయించిన బండి సంజయ్

హైదరాబాద్,మే15 : కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. తనపై మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్‌లో పరువు నష్టం కలిగించేలా వార్తలు ప్రసారం చేస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. తన కుమారుడు భగీరథ్ పోక్సో కేసుతో పాటు తనపైన దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో తన పేరు, ఫొటోలు, వీడియోలు వాడొద్దంటూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన పేరుతో ఇప్పటివరకు సోషల్ మీడియాలో, యూట్యూబ్ ఛానళ్లలో ఉన్న వీడియోలను తొలగించాలని కోర్టును బండి సంజయ్ కోరారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగేలా ప్రచారం జరుగుతోందని న్యాయస్థానానికి బండి సంజయ్ వివరించారు. ఈ క్రమంలో సోషల్ మీడియా, యూట్యూబ్, మీడియాలో బండి సంజయ్‌పై వచ్చిన కథనాలను వెంటనే తొలగించాలని సిటీ సివిల్ కోర్టు ఆదేశించింది. తదుపరి ఆదేశాల వరకు ఎలాంటి కథనాలు ప్రసారం చేయొద్దని న్యాయస్థానం స్పష్టం చేసింది. యూట్యూబ్, సోషల్ మీడియాలో బండి సంజయ్‌కి వ్యతిరేకంగా ఉన్న పోస్టులను వెంటనే తొలగించాలని సిటీ సివిల్ కోర్టు ఆదేశించింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.